ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 08, అక్టోబర్ 2026 16 పేజీలు




16వ పేజీలో...

## రామకోటి పుస్తకాలకు గోదావరి ఒడి

### భక్తులు సమర్పించిన పుస్తకాల నిమజ్జనానికి దేవస్థానం ఏర్పాట్లు

భద్రాచలం కల్చరల్, అక్టోబర్ 7(ప్రభాతవార్త):
భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానానికి భక్తులు సమర్పించిన శ్రీరామకోటి పుస్తకాలను పవిత్ర గోదావరిలో నిమజ్జనం చేయాలని దేవస్థానం నిర్ణయించింది. ఆలయ ప్రాంగ ణంలో భక్తులు సమర్పించిన రామకోటి పుస్తకాలను భద్రపరిచేందుకు



# నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలు

### సామాన్య, మధ్య తరగతి ప్రజలపై అదనపు భారం

### కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ ఎగబాకుతూ సామాన్య, మధ్య తరగతి ప్రజల బతుకుబండిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. కూర వండుదామంటే ఉల్లిపాయలు కన్నీళ్లు తెప్పిస్తుండగా, పొట్ట నింపుకుందామంటే బియ్యం ధరలు దడ పుట్టిస్తున్నాయి. ఒకవైపు ఎల్‌నినో ప్రభావం, మరోవైపు దళారులు, వ్యాపారుల అక్రమ నిల్వలు, ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడం కలిసి పేదవాడి కంచంలోకి అడుగుపెట్టే ప్రతి గింజనూ భారంగా మారుస్తున్నాయి. కందిపప్పు నుంచి పామాయిల్ వరకు అన్ని సరుకుల ధరలు పైపైకి ఎగబాకుతుండటంతో వేతన జీవులు, గృహిణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

2వ పేజీలో...

ఎల్‌నినో కారణంగా రైతులు ధాన్యం సాగుకు అంతంత మాత్రంగానే ముందుకు వచ్చారు. కొద్దిపాటిగా సాగైన పొలాల్లోనూ కొత్త రకం చీడపీడలు ఆశించి పంట తీవ్రంగా దెబ్బతింది. దీనికి తోడు నీటి ఎద్దడి, తీవ్ర విద్యుత్ కోతల కారణంగా మరో 20 శాతానికి పైగా పొలాలు ఎండిపోయి దిగుబడి పడిపోయింది. ఈ పరిణామాలన్నీ పంట దిగుబడిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపాయి. రానున్న రోజుల్లో ధాన్యం కొరత ఏర్పడనుందనే అంచనాలతో మిల్లర్లు, వ్యాపారులు సన్న ధాన్యాన్ని ముందుగానే కొనుగోలు చేసి నిల్వలు పెంచుకుంటున్నారు. ప్రస్తుతం హోల్‌సేల్ మార్కెట్‌లో బియ్యం కిలో రూ.74 నుంచి రూ.85 వరకు


2వ పేజీలో...

# ఈ సారైనా..పేదల సొంతింటి కల నెరవేరేనా...?

నిజమైన లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేనా..?
నాయకుల చేతివాటానికి కళ్లెంపడేనా..?
అధికారుల పారదర్శక సర్వే అమలు జరిగేనా..?
అర్హత ఉన్న లబ్ధిదారులకు ఇండ్లు ఇచ్చి న్యాయం చేయాలని వేడుకోలు

కొణిజర్ల, ప్రభాతవార్త
భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 80 ఏళ్ల కాలంలో అనేక రాజకీయ పార్టీలు పాలకుల రాజ్యాలు వస్తూ కాలం గడుస్తున్నా .. నేటికీ సంపన్నులు సంపన్నుల్లాగే ..పేదలు .పేదల్లాగే ఉన్నారనడంలో సందేహం లేదనడానికి నిలువెత్తు సాక్ష్యమే.. నేటికీ అనేక గ్రామాల్లో, పట్టణాల్లో సంవత్సరాల తరబడి నివసిస్తున్న నిరుపేదలకు ఆశించిన మేర ప్రభుత్వ పథకాల సాయం అందక పోవడంతో .. ఇప్పటికీ సరైన ఇల్లు ,కూడా లేక తడికల పాకల్లోనే ముక్కి మూలుగుతూ జీవనం సాగిస్తున్న దుర్భర దౌర్భాగ్యం




సీఎస్‌లో...

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో
# పల్మనాలజీ సేవలు భేష్

శ్వాశ ఆగిపోతే ప్రాణమే లేదు...
ఊపిరితిత్తుల వ్యాధులకు సకాలంలో వైద్యం..
క్షయ నియంత్రణలో కీలక సేవలు
పేద,మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రే పెద్ద అండ

ఖమ్మం వైద్య విభాగం, ప్రభాతవార్త
ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని పల్మనాలజీ విభాగం ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వైద్య సేవలు అందిస్తూ అండగా నిలుస్తోంది. శ్వాస సంబంధిత సమస్యలు, దీర్ఘకాలిక దగ్గు,క్షయ అనుమానం తదితర సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యుల పర్యవేక్షణలో అవసరమైన పరీక్షలు, చికిత్స అందుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక ఖర్చుతో కూడుకున్న

## గోదావరి పుష్కర పనులు వేగవంతం చేయాలి

కొత్తగూడెం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:
వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు


కలెక్టర్ అంకిత్
16లో...

# నిత్యావసర వస్తువుల ధరలకు రెక్కలు

మొదటి పేజీ తరువాయి..

పలుకుతోంది. రాబోయే కొద్ది రోజుల్లోనే బియ్యం ధరలు మరిన్ని రికార్డులు సృష్టిస్తాయని మార్కెట్ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాక ఒకానొక దశలో బహిరంగ మార్కెట్‌లో ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, ఆ ఊరట ఎక్కువ కాలం నిలవలేదు.. బహిరంగ మార్కెట్‌లో ఫైన్ క్వాలిటీ బియ్యం ధరలు అగ్గిపిడుగులా ఉండటంతో ప్రజలు రేషన్ బియ్యాన్ని దళారులకు విక్రయించి దుకాణాల్లో ఫైన్ క్వాలిటీ బియ్యం కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో డిమాండ్ పెరగడంతో లబ్ధిదారుల నుంచే దళారులు రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు. వాటిని పెద్ద దళారులకు విక్రయిస్తుండగా, వారు ఆ బియ్యాన్ని మిల్లు ల్లో వేసి పాలిష్ పట్టి, తిరిగి బహిరంగ మార్కెట్‌లో ఏదో ఒక బ్రాండ్ పేరుతో కిలో రూ.50కి విక్రయిస్తూ కోట్ల రూపాయల దందా సాగిస్తున్నారు. బయట దుకాణాల్లో కిలో సూపర్ఫైన్ బియ్యం రూ.75 నుంచి రూ.80 వరకు విక్రయిస్తుండగా, కొన్ని దుకాణాల్లో 'సింగిల్ పోలిష్ బియ్యం' పేరు చెప్పి కిలో వంద రూపాయలకు విక్రయిస్తుండడం గమనార్హం. ఫైన్ క్వాలిటీ బియ్యం ధరలు పెరగడంతో రేషన్ బియ్యానికి ఈ స్థాయిలో అక్రమ డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా ఉల్లిపాయల ధరలు అసలు అదుపులోకి రావడం లేదు. గ్రేడ్2 ఉల్లిపాయల సగటు ధర ప్రస్తుతం కిలో రూ.63 గా నమోదు కాగా గ్రేడ్2 ఉల్లి ధర కూడా తాజాగా కిలో రూ.55 గా ఉండగా, గత నెలలో రూ.36 గా, గత ఏడాది రూ.20 గా ఉండటం గమనార్హం. బహిరంగ మార్కెట్‌లో, చిన్న దుకాణాల్లో నాణ్యమైన ఉల్లిపాయలు కిలో ఏకంగా రూ.75 నుంచి రూ.100కి సమీపించాయి. నిన్న మొన్నటి వరకు కిలో రూ.40 చొప్పున లభించిన చక్కెర ఇప్పుడు ఏకంగా రూ.65 నుంచి రూ.70 దాటేసింది. మినపప్పు ధరలు రూ.150 మార్కును తాకాయి. నిత్యావసరాల శ్రేణిలో ప్రముఖంగా వాడే వెల్లుల్లి కిలో ఏకంగా రూ.250 పలకడంతో సామాన్యులు కొనే సాహసం కూడా చేయలేకపోతున్నారు.

**మండుతున్న వంట నూనెలు.. కందిపప్పు**

వంట నూనె పామాయిల్ లీటరు ధర ప్రస్తుతం రూ.155.20 గా ఉండగా, గత నెలలో రూ.153.45 గా, గత ఏడాది రూ.131.13 గా ఉంది. అంటే ఏకంగా 24.07 శాతం పెరిగింది. సన్ ఫ్లవర్ రిఫైన్ ఆయిల్ లీటరు ధర రూ.181.50, వేరుశెనగ నూనె లీటరు ధర రూ.185 కు పెరిగింది.

మరోవైపు పప్పు ధాన్యాల్లో గ్రేడ్1 కందిపప్పు కిలో ప్రస్తుతం రూ.135 గా ఉంది. గ్రేడ్2 కందిపప్పు కిలో రూ.124కు పెరిగింది. ధాన్యపు నిల్వలపై కనీస నిఘా లేకపోవడం, నియంత్రణ లోపం, మిల్లర్లు, దళారుల సిండికేట్ వ్యవహారాల వల్ల బహిరంగ మార్కెట్‌లో ధరలు యథేచ్ఛగా పెరుగుతున్నాయి.

పెరిగిన ధరల భారంతో ప్రతి కుటుంబం నెలవారీ బడ్జెట్ తలకిందులైంది. ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు నిద్రమత్తు వీడి తక్షణమే అక్రమ నిల్వదారులపై, దళారులపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించాలని, సబ్సిడీ ధరలకే నిత్యావసరాలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఈ సారైనా..పేదల సొంతింటి కల నెరవేరేనా...?

మొదటి పేజీ తరువాయి..

పేద బతుకులది. ఇట్టి దుస్థితిని పారదోలాలనే సంకల్పంతో నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బృహత్తరమైన ముందడుగు వేసి పేదోడి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యాన్ని అమలుకు శ్రీకారం చుట్టింది.. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలో గ్రామాల్లో మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేసింది. కానీ అట్టి ఇళ్ల ఎంపికలో స్థానిక ఇందిరమ్మ కమిటీల నాయకుల కనుసనల్లో చేతివాటం ప్రదర్శించి , అర్హత ఉన్న అనేక మంది లబ్ధిదారులకి మొండి చెయి చూపడంతో నిరాశే మిగిలడంతో . రగిలిపోయిన లబ్ధిదారులు స్థానిక అధికారులు, నాయకులను నిలదీయడం, కొన్ని గ్రామాల్లో అయితే ఏకంగా జిల్లా కలెక్టర్కు ఫిర్యాదులు కూడా చేయడం చేయడం గమనార్హం. కాగా అట్టి సమస్యను పరిష్కారం చూపడం కోసం త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని అప్పుడు అందరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి సర్ది చెప్పడం జరిగింది. కానీ నేడు అదే రెండో విడత ఇండ్ల మంజూరు చేసిన శుభ వార్త ప్రకటించింది. అందులో భాగంగా కొనిజర్ల మండలానికి 250 ఇండ్లతోపాటు, రూప్ రీప్లేస్మెంట్ కోసం అదనంగా మరో 107 ఇండ్లు మంజూరు చేసింది.అట్టి లబ్ధిదారుల ఎంపిక ఆయా స్థానిక అధికారుల సమక్షంలో ఇందిరమ్మ కమిటీలు సర్పంచులకు ఎంపిక ప్రక్రియ అప్పగించింది. దీంతో గ్రామస్థాయిలో అధికారులు ఎంపిక చేయబడ్డ లబ్ధిదారులకు ఆశించిన మేర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కేటాయించకపోవ దంతో, కొసరేసినట్లు ఇవ్వడం కేటాయించ దంతో ఉన్న లబ్ధిదారుల్లో ఎవరికి ఇవ్వాలనే సందిగ్ధం పడ్డారు. మరోపక్క లబ్ధిదారుల్లో ఓ పక్క హర్షం ప్రకటిస్తూనే మరో ప్రక్క .. ఎంపిక ప్రక్రియ గ్రామ స్థాయిలో ఉన్న నాయకులు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎవరెవరిని ఎంపిక చేస్తారన్న అనుమాన భయం లబ్ధిదారులను వెంటాడుతుంది. కాగా ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహిస్తే.. ఇల్లు లేని నిజమైన పేద లబ్ధిదారులకు పెద్ద ఊరట లభిస్తుంది. ఒకవేళ అలా జరగక ఈసారి కూడా రాజకీయ నాయకులు, సర్పంచులు, ఇందిరమ్మ కమిటీలు వారి వారి పార్టీల కనుసన్నల్లో ఉన్న వారికే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి లబ్ధిదారులుగా ఎంపిక చేసి పట్టం కడితే.. ఇల్లు లేని అర్హత కలిగిన అభాగ్యుల పొట్ట కొట్టిన వారు అవుతారనేది సత్యం. కావున సంబంధిత గ్రామాల అధికారులు,సర్పంచులు ,ఇందిరమ్మ కమిటీల సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అత్యంత పారదర్శకంగా వ్యవహరించి నిజమైన ఇల్లు లేని లబ్ధిదారులని ఎంపిక చేసి పేద సొంతింటి కలభిను నెరవేర్చాలని లబ్ధిదారులు ముక్తకంఠంతో వేడుకొనుచున్నారు.

# డ్వాక్రా రుణంతో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి

**కల్లూరు, అక్టోబర్ 07, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో స్వయం సహాయక సంఘ గ్రూపుల ద్వారా రుణాలు మంజూరు తో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసినట్లు ఐకెపి ఏపిఎం అశోక రాణి తెలిపారు. మొదటి విడతగా మంజూరైన 3500 స్వయం సహాయక సంఘ సభ్యులకు 96 మందికిగాను స్వయం సహాయక సంఘ సభ్యులకు 96 మందికి రూ 103.90 కోట్లుమంజూరు చేసినట్లు దానిద్వారా చివరి బిల్లు మరియు లక్ష రూపాయలు డ్వాక్రా రుణం ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులకు గృహాలు పూర్తి చేసుకున్నట్లు స్వయం సహాయక సంఘ సభ్యులు తెలుపుతున్నారు మండలంలో సంఘ సభ్యులు చిన్న సంఘాల వారు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది పూర్తిస్థాయిలో గృహాలను పూర్తిచేసుకుని గృహ ప్రవేశం చేసుకున్నట్లు ఏపీఎం తెలిపారు



కల్లూరు మండల పరిధిలోని కల్లూరు, చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి ,చెన్నూరు, లింగాల ,బత్తులపల్లి, ముచ్చవరం పేరువంచ తదితర గ్రామాలలో సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ ద్వారా రుణం పొంది ఆర్థిక చేయూత అందించినట్లు ఏపీఎం పేర్కొన్నారు గ్రామాలలో గ్రామ సమాఖ్యలు ద్వారా చిన్న సంఘాల ద్వారా వివో ఏలు తీర్మానాలు చేసి వారికి సహకరించినట్లు పేర్కొన్నారు. కొంతమంది మహిళలకు బేస్మెంట్ బిల్లులు సమయంలో డ్వాక్రా రుణాలు సహకరించగా మరి కొంతమందికి చివరిలో స్లాబ్ దశలో ద్వాక్రా రుణం ఆసరాకు వచ్చింది ఈ మొత్తం రుణాలు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు కలిసి వచ్చింది. ఈ రుణాలు అందించడంలో అందడంలో సెర్ప్ పరిధిలో ఉన్న ఐకెపిఎపిఎమ్ సిసి వివో ఏలు రుణాలు అందించడంలో విశేషమైన కృషి చేసిన వారికి ఇందిరమ్మ లబ్ధిదారులు ప్రత్యేకమైన ధన్యవాదములు, తెలిపారు.

చివరి దశలో లబ్ధిదారులు కు ఎంతో అండగా ఉండి గృహ నిర్మాణాలు పూర్తి చేయడంలో రుణాలు ఆదుకున్నాయని వివరించారు.



# గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

## సిడిపిఓ జ్యోతి

## బాలింతలకు గర్భిణీలకు ఆరోగ్యంపై సూచనలు

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 07(ప్రభాతవార్త):**

పోషణమాసం(పోషణ మాహ్) కార్యక్రమంను సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ బుధవారం నిర్వహించింది.గర్భిణులు బాలింతలు. పిల్లలు బాలబాలికలు. మహిళలు ఆరోగ్యపోషణ స్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పోషణ మాహ్ కార్యక్రమాన్ని చంద్రుగొండ ప్రాజెక్టు పరిధిలోని ఎర్రగుంట సెక్టార్ కంపగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ కారం శివ సమక్షంలో చేశారు. కార్యక్రమంలో సిడిపిఓ జ్యోతి పాల్గొన్నారు. ఐదుగురు బాలింతలకు శ్రీమంతాలు. పిల్లలకు అక్షరాభ్యాసాలు అన్నప్రసనలు చేసిన కార్యక్రమంలో పోషకాహార విలువలు సిడిపిఓ వివరించారు. గర్భిణీలకు పలు ఆరోగ్య సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, వార్డ్ మెంబర్ మహాలక్ష్మి క్ర, టీచర్ రాణి, సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు విజయ, రాధా, సుజాత, స్థానిక మహిళలు, తదితర అంగన్వాడి టీచర్లు ఉన్నారు.

# ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన

## యూకలిప్టస్, పామాయిల్, మునగ సాగుపై సూచనలు

## పంట కుంటలు, ఊటకుంటలు, ఇంకుడు గుంతల ప్రాముఖ్యతపై వివరణ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 7:**

మండల పరిధిలో 2025-26, 27 సంవత్సరాలకు వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ (వీబీజీ ఆర్ఎంజి) పథకంలో భాగంగా యూకలిప్టస్, పామాయిల్, మునగ రైతులకు ఎంపీడీఓ తాళ్లూరి రవి అధ్యక్షతన బుధవారం అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకం అంచనాల్లోని ప్రతి విభాగాన్ని రైతులకు వివరించారు. పథకం కింద చేపట్టాల్సి న పనులు, వాటిని ఎప్పుడు నిర్వహించాలి, బిల్లులను ఎలా సమర్పించాలి, అధిక దిగుబడులు సాధించేందుకు ఎలాంటి సాగు పద్ధతులు అవలంబించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత ఎల్‌నినో దుష్ప్రభావాలను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించడంతో పాటు మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో పంట కుంటలు, ఊటకుంటలు, ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను రైతులకు తెలియజేశారు. రైతులు ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడంపై రైతులు ఎంపీడీఓ తాళ్లూరి రవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రామారావు, ఈసీ సైదులు, టీఏలు నాగమణి, ధనలక్ష్మి క్ర, జోదాబాయ్, వీరభద్రం, అన్ని గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ పంచాయతీలకు చెందిన రైతులు పాల్గొన్నారు.




# నూతి సత్యనారాయణ గౌడ్ ను కలిసిన శీలం బ్రహ్మ రెడ్డి

**కల్లూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ను జిల్లా కార్యదర్శి, కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పెనుబల్లి మండల ఇంచార్జి శీలం బ్రహ్మరెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

# పేదింటి విద్యార్థులకు అండగా నిలిచిన జాయ్ స్టైల్ ఫౌండేషన్

## ఆసిఫ్ సహాయంతో విద్యార్థులకు బ్యాగులు స్టడీ మెటీరియల్ పంపిణీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంజా రామకృష్ణ కు అభినందనలు

చంద్రుగొండ ప్రభాతవార్త





మరోసారి పేదింటి విద్యార్థులకు అండగా నిలిచి విద్యార్థులకు కావాల్సిన బ్యాగులు స్టడీ మెటీరియల్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా పంపిణీ చేసి అందరి మన్ననలు అందుకున్నారు. జాయ్ స్టైల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంజా రామకృష్ణ దంపతులు. వివరాల్లోకి వెళితే .......చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన కుంజా రామకృష్ణ దంపతులు తమ కూతురి జ్ఞాపకార్థ జాయ్ స్టైల్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతోమంది నిరుపేదలకు, అలాగే విద్యార్థులకు, సహా సహకారాలు అందిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా బుధవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు, తన చిన్ననాటి స్నేహితుడు మహమ్మద్ ఆసిఫ్ సహాయంతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ నాణ్యమైన స్కూల్ బ్యాగ్స్, అలాగే స్టడీ మెటీరియల్, ను చంద్రుగొండ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంజా రామకృష్ణ (జడ్సన్) మాట్లాడుతూ... జాయ్ స్టైల్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే పేదింటి కుటుంబాలకు, అలాగే విద్యార్థులకు, సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించిన నా బాల్య స్నేహితుడు ముందుకు వచ్చి తన వంతు సహాయం అందించారన్నారు. నా స్నేహితుడు చిన్నతనంలో సరైన పుస్తకాలు, బ్యాగులు, స్టడీ మెటీరియల్ కొనే స్తోమత లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ తన బాల్యాన్ని గడిపారన్నారు. నేటి విద్యార్థులు కూడా అలాంటి అవస్థలు పడవద్దు అనే ఉద్దేశంతో మా ఫౌండేషన్ ద్వారా విద్యార్థులందరికీ బ్యాగులతో పాటు పెన్నులు, నోట్స్ బుక్స్, స్టడీ మెటీరియల్, వాటర్ బాటిల్స్, ఇలా విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల స్టడీ మెటీరియల్స్ ను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ఇలా రాబోయే రోజుల్లో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు తమ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను అమోఘమని సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, గ్రామస్తులు ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఎల్ ప్రశాంత్, వార్డు సభ్యులు బుంగ శ్రీను, మహిళా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు బడుగు కృష్ణవేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, రామకృష్ణ లాజరస్, నాగరాజు, మణి, తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇసుక ట్రాక్టర్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

## మనవరాలిని పాఠశాల బస్సు ఎక్కించి రోడ్డు దాటుతుండగా ప్రమాదం

ముదిగొండ ప్రభాత వార్త, అక్టోబర్ 7 :



ముదిగొండ మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన బొడ్డు జ్యోతి అనే మహిళ బుధవారం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. జ్యోతి తన మనవరాలిని పాఠశాల బస్సు ఎక్కించిన అనంతరం రోడ్డు దాటుతుండగా మల్లాపురం వైపు నుంచి వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఆమెను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో జ్యోతికి తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా మారింది. దీంతో స్థానికులు వెంటనే ఆమెను ఖమ్మంలోని ఆస్పత్రికి తరలించారు. ట్రాక్టర్ అధిక వేగంతో రావడమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మంగాపురంలో ప్రహరీ గోడకు సర్పంచ్ శంకుస్థాపన

తల్లాడ అక్టోబర్ 7 :ప్రభాతవార్త

మండల పరిధిలోని మంగాపురం పాఠశాలలో నూతనంగా నిర్మించి ప్రహరీ గోడ నిర్మాణానికి సర్పంచ్ దుగ్గిదేవర నాగ నరసింహారావు శంకుస్థాపన చేశారు బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలకు ప్రహరీ లేదని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానందుకు తాను ఉప సర్పంచ్ చింటూ కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగా ఆమె స్పందించి నిధులు మంజూరు చేయడంతో పాఠశాల వారికి శంకుస్థాపన చేయడం జరిగిందని వివరించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింటూ హెచ్ఎం వెంకటేశ్వర్ రెడ్డి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# సిరిపురం మేజర్ కాలువ తమ పాలిట శాపం

తల్లాడ, అక్టోబర్ 7 (ప్రభాత వార్త):

సిరిపురం మేజర్ కాలువ తమ పాలిట శాపంగా మారిందని అన్నారుగూడెం ఎస్సీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో మేజర్ కాలువ ఆధునికీకరణ పనులు స్థానిక నిరుపేదలకు ఇబ్బందిగా మారాయి. పంట పొలాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో ఎన్ఎస్పీ కాలువను సీతారామ ప్రాజెక్ట్‌తో అనుసంధానం చేస్తున్న నేపథ్యంలో గ్రామ పరిధిలోని మేజర్ కాలువను వెడల్పు చేసి, ఇరువైపులా రక్షణ గోడలను నిర్మించారు. అయితే రక్షణ గోడల నిర్మాణంతో వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక స్వల్ప వర్షానికే కాలువ పరిసరాల్లోని ఇళ్ల వద్ద నీరు నిలిచిపోతోందని గ్రామస్థులు వాపోతున్నారు. దీంతో నిరుపేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.కాగా,నివాస గృహాలకు అత్యంత సమీపంలో ధోబీ ఘాట్ల నిర్మాణం చేపట్టడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జనావాసాల మధ్య ధోబీ ఘాట్లు నిర్మించడం వల్ల చిన్నారులు ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నామని పేర్కొన్నారు.ధోబీ ఘాట్లను నివాస ప్రాంతాలకు దూరంగా నిర్మించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే వర్షపు నీరు ఇళ్ల వద్ద నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించి, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారుగూడెం గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# నేరాలు-దారుణాలు



## జక్కుల వెంకన్న మృతికి ఎమ్మెల్యే పాయం నివాళి

అశ్వాపురం,ప్రభాతవార్త,అక్టోబర్ 07:



అశ్వాపురం మండలం రామచంద్రాపురం గ్రామపంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం కాలనీకి చెందిన జక్కుల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే,తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు బుధవారం వెంకన్న నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వెంకన్న పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఒరుగంటి రమేష్ బాబు, బూరెడ్డి వెంకటరెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,చుంచు ఏకాంబరం,మాదిరెడ్డి వెంకటరెడ్డి,తోకల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుడు పానుగంటి కృష్ణయ్య అకస్మిక మృతి

కల్లూరు, అక్టోబర్ 07, ప్రభాతవార్త



కల్లూరు పట్టణానికి చెందిన ప్రముఖ భారతీయ జనతా పార్టీ నాయకుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి పానుగంటి కృష్ణయ్య అకస్మికంగా మరణించడంతో కల్లూరు పట్టణంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. కరుడుగట్టిన హిందుత్వవాదిగా, బీజేపీ కల్లూరు మండల పార్టీలో సుదీర్ఘకాలంగా కీలక పాత్ర పోషించిన ఆయన మృతి వార్త వినగానే స్థానికులు, పార్టీ శ్రేణులు దిగ్భ్రాంతికి గురయ్యారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తరఫున 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పానుగంటి కృష్ణయ్య పోటీ చేశారు. వ్యాపార రీత్యా రియల్ ఎస్టేట్ రంగంలో ప్రవేశించి స్వశక్తితో ఆర్థికంగా స్థిరపడిన ఆయన, ఎల్లప్పుడూ ప్రజా సంబంధాలను పెంపొందించుకున్నారు. నిరంతరం స్నేహశీలిగా, సౌమ్యుడిగా, ముఖంపై ఎప్పుడూ చిరునవ్వు చెదరనివ్వకుండా అందరితో ఆప్యాయంగా మాట్లాడే మనస్తత్వం కలిగిన ఆయనకు కల్లూరు పట్టణ ప్రజలతో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.పార్టీలకతీతంగా ప్రముఖుల సంతాపం..పానుగంటి కృష్ణయ్య అకాల మరణం పట్ల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. రాజకీయ సిద్ధాంతాలకు, పార్టీలకు అతీతంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు సోషల్ మీడియా వేదికగా ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ, కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.




## కస్తూరిబా పాఠశాల తనిఖీ

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 7)



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల రికార్డులను పరిశీలించారు పాఠశాల లో చదువుతున్న విద్యార్థుల హాజరును పరిశీలించారు పాఠశాలలో స్టోర్ రూమ్ కిచెన్ లను పరిశీలించి తగు సూచనలు చేశారు విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు టాయిలెట్లు త్రాగునీరు శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి తెలిపారు ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు

## తాగునీటి కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు

**ఏడు రోజులుగా నీటి సరఫరా బంద్**

**కలుషిత నీటితో చర్మవ్యాధుల ఇబ్బందులు**

**ముత్యాలమ్మ గుడి ప్రాంతంలో ఖాళీ బిందెలతో రాస్తారోకో**

సారపాక, ప్రభాతవార్త:

తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ముత్యాలమ్మ గుడి ప్రాంతానికి చెందిన గ్రామస్తులు రోడ్డెక్కారు. గత ఏడు రోజులుగా తమ ప్రాంతానికి తాగునీటి సరఫరా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ బుధవారం మెయిన్ రోడ్డుపై ఖాళీ బిందెలతో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తమ ప్రాంతంలోని బావి, బోరు నుంచి మోటార్ ద్వారా సరఫరా అవుతున్న నీరు మురికిగా ఉండటంతో తాగేందుకు, కనీసం వినియోగించుకునేందుకు కూడా వీలులేని పరిస్థితి నెలకొందన్నారు. ఆ నీటిని వినియోగించడం వల్ల చిన్నారులతో పాటు పలువురికి చర్మ సంబంధిత సమస్యలు, దురదలు తదితర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యను గతంలో కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి కొంతకాలం నీటి సరఫరా అందించారని గ్రామస్తులు తెలిపారు. అయితే ప్రస్తుతం మళ్లీ ఏడు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. సమస్యను పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు నిరసన విరమించేది లేదని గ్రామస్తులు స్పష్టం చేశారు. సుమారు గంటపాటు రోడ్డుపై బైఠాయించడంతో రహదారిపై ఇరువైపులా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు నిరసన విరమించారు. అనంతరం పంచాయతీ అధికారులు తాత్కాలికంగా వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని అందించే చర్యలు చేపట్టారు. అయితే ట్యాంకర్ల ద్వారా తాత్కాలికంగా నీరు అందించడంతో పాటు, కలుషిత నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, స్వచ్ఛమైన తాగునీటిని నిరంతరంగా అందించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ఇదే విషయమై పంచాయతీ ఈవో రవిని వివరణ కోరగా** మంచినీళ్ల వారికి సరిగ్గా అందడం లేదనేది వాస్తవమేనని వాటర్ ట్యాంకుల ద్వారా అందిస్తున్నామని నేడు వారి కొరకు ప్రత్యేక పైప్లైన్ వేసి నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.



# రామయ్య సన్నిధిలో.. ప్రజా సేవే లక్ష్యంగా!

**భద్రాచలం సీఐగా సట్ల**

**రాజు బాధ్యతల స్వీకరణ**

భద్రాచలం క్రైమ్, అక్టోబర్ 7(ప్రభాతవార్త):

భద్రాచలం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్గా సట్ల రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆధ్యాత్మిక క్షేత్రమైన భద్రాచలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక పోలీసింగ్కు ప్రాధాన్యం ఇస్తానని ఆయన తెలిపారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టణంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, స్మగ్లింగ్ వంటి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంతో పాటు వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అవసరమైన పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడతామని తెలిపారు. ఆలయ పట్టణం ప్రశాంతతకు, భక్తుల భద్రతకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. భద్రాచలం ఆధ్యాత్మిక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని విధులను సమర్థవంతంగా



నిర్వహించి, ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా పనిచేస్తానని సట్ల రాజు పేర్కొన్నారు. నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకోవాలని స్థానికులు ఆకాంక్షించారు. భద్రాద్రి రామయ్య ఆశీస్సులు సీఐ సట్ల రాజుకు ఎల్లవేళలా ఉండాలని వారు కోరుకున్నారు.

**రామయ్య క్షేత్రంలో.. ధర్మబద్ధమైన పోలీసింగ్!**

భక్తులకు భద్రత.. ప్రజలకు భరోసా.. అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ భద్రాచలంలో సట్ల రాజు తనదైన ముద్ర వేయాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆదివాసి ఆత్మఘోష మహాధర్నా కరపత్రాలు ఆవిష్కరణ

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 7 )

షెడ్యూల్ తెగల జాబితా నుండి లంబాడాలను తొలగించడానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 14న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆదివాసి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం దుమ్ముగూడెం మండలంలోని సీతానగరంలో తుడుం దెబ్బ జాతీయ ప్రధాన కార్య దర్శి రామానాల లక్ష్మయ్య ఆదివాసి సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడాల వలన ఆదివాసీలు గత 50 సంవత్సరముల నుండి భూములను కోల్పోతూ విద్యా ఉద్యోగాల లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. దీనిపై పోరాడేందుకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని ఆదివాసి సంఘాలు ఒక్కతాటిపైకి వచ్చాయని ఈ పోరాటంలో



భాగంగా గత ఆరు నెలల నుండి ఐటీడీఏలు ముట్టడి జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆదివాసీల డిమాండ్స్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించడానికి అక్టోబర్ 14న హైదరాబాద్ లో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా చేపట్టినట్లు ప్రతి ఆదివాసి స్వచ్ఛందంగా కదిలి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు లంబాడాలను తొలగించడానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని 1/70 చట్టాన్ని సవరించాలని బడా పెట్టుబడుదారులు వ్యాపారస్తులు వేసిన పిటిషన్ కి దీటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని త్రీ జీవో స్థానంలో కొత్త జీవో తేవడానికి ట్రైబల్ అడ్వైజ్ కమిటీ తీర్మానం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి పోడు సాగుదారులు సాగు చేస్తున్న సుమారు ఎనిమిది లక్షల పోడు భూములకు అక్కు పత్రాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎ ఈ డబ్ల్యు సి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుగ్గ రామనాథం తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వట్టం కన్నయ్య జిల్లా కార్యదర్శి సురపాక రామారావు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు ఐక్య కార్యాచరణ కమిటీ దుమ్ముగూడెం మండల గౌరవ అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు ఏ వి ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు కురుసం రవి మాజీ సర్పంచ్ సిహెచ్ మిత్ర కుంజా మహేష్ పూనెం మోహన్ పూనెం శ్రీకాంత్ పూనెం శివ తంగెళ్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# టేకుచెరువులో ఉచిత వైద్య శిబిరం

**కిడ్నీ సమస్యలపై 'వార్త'**

**కథనానికి స్పందన..**

**పలువురికి వైద్య పరీక్షలు ఉచితంగా**

**మందుల పంపిణీ..**

**తాగునీటి నమూనాల సేకరణ**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

టేకుచెరువు గ్రామంలో కిడ్నీ సమస్యలు పెరుగుతున్నాయంటూ ఇటీవల 'వార్త' జాతీయ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు మొరంపల్లి బంజరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం టేకుచెరువు గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పీహెచ్సీ వైద్యుడు డాక్టర్ నగేష్ నేతృత్వంలో వైద్య సిబ్బంది గ్రామస్తులకు సుమారు మూడు గంటలపాటు వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరానికి 150 మందికి పైగా



గ్రామస్తులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రక్తపరీక్షలు, మూత్ర పరీక్షలు, బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. అనుమానం ఉన్న సుమారు 35 మంది నుంచి రక్త నమూనాలను సేకరించి తదుపరి పరీక్షల కోసం టీహబ్కు పంపించారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలోని తాగునీటి వనరుల నుంచి నీటి నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించారు. పరీక్షల నివేదికల ఆధారంగా అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలు అందిస్తామని వైద్యులు తెలిపారు. గ్రామస్తులు తాగునీటిని తప్పనిసరిగా కాచి, వడబోసి తాగాలని వైద్య సిబ్బంది సూచించారు. కిడ్నీ సమస్యలతో పాటు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోళ్ల సైదమ్మ మాట్లాడుతూ.. టేకుచెరువులో కిడ్నీ సమస్యలపై 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు, సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో హెచ్ఈఓ రమణ, హెల్త్ అసిస్టెంట్ పాయం జయబాబు, ఏఎన్ఎం పుష్ప, ఎంఎల్హెచ్పీ దీపిక, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీల బోనస్, పీఎఫ్ సమస్యలు పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్‌ను కోరిన నాగండ్ల దీపక్ చౌదరి

**ఖమ్మం టౌన్,అక్టోబర్ 7,(ప్రభాతవార్త )**

సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని కోరుతూ ఖమ్మం అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి జాయింట్ కలెక్టర్ గారిని కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.నగర ఐగిగీది అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సివిల్ సప్లై హమాలీ కార్మికుల ప్రతినిధులు జాయింట్ కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. ముఖ్యంగా హమాలీ కార్మికులకు పండుగ బోనస్ అందించడంతో పాటు, ప్రతి కార్మికుడికి పీఎఫ్ నంబర్ సౌకర్యం కల్పించాలని నాగండ్ల దీపక్ చౌదరి జాయింట్ కలెక్టర్‌ను కోరారు.ఏళ్లుగా



సివిల్ సప్లై గోదాముల్లో హమాలీలుగా పనిచేస్తూ ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థకు తమ శ్రమను అందిస్తున్న కార్మికులకు పండుగ సమయంలో బోనస్ అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే వారి భవిష్యత్ భద్రత కోసం పీఎఫ్ సౌకర్యం కల్పించే అంశాన్ని పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలీ కార్మికుల అధ్యక్షులు అంజిరెడ్డి హమాలీల సమస్యలను జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐగిగీది నిరంతరం కృషి చేస్తుందని నగర ఐగిగీది అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు తెలిపారు. హమాలీలకు పండుగ బోనస్, పీఎఫ్ సౌకర్యం కల్పించే వరకు వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీతీది సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, సివిల్ సప్లై హమాలీ కార్మికుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పి.సి అండ్ పి.ఎన్.డి.టి జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం

**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్7(ప్రభాత వార్త )**

ఖమ్మం నగరంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో గల ప్రేరణ సమావేశ మందిరంలో బుధవారం నాడు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి రామారావు అధ్యక్షతన పి.సి !! పి.ఎన్.డి.టి చట్టం అమలుపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలు, అల్ట్రాసౌండ్ యంత్రాల నిర్వహణ, నిబంధనల అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షి ంచారు. ముఖ్యంగా నూతన రిజిస్ట్రేషన్లు, రెన్యూవల్స్, పరికరాలు మరియు సిబ్బంది మార్పులకు సంబంధించిన దరఖాస్తులపై చర్చించి, వాటి తనిఖీ నివేదికలను పరిశీలించారు.సమావేశంలో చర్చించిన ముఖ్య వివరాలు: నూతన స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్లు కొత్తగా నూతన స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ కోసం 3 దరఖాస్తులు రాగా, గతంలో పెండింగ్‌లో ఉన్న 12 దరఖాస్తులతో కలిపి మొత్తం 15 దరఖాస్తులపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. వీటిలో ఇప్పటివరకు 5



ఆసుపత్రులు / 5 అల్ట్రాసౌండ్కేంద్రాల ప్రాథమిక క్షేత్రస్థాయి తనిఖీలు విజయవంతంగా పూర్తయినట్లు తెలిపారు. రెన్యూవల్స్ స్కానింగ్ కేంద్రాల లైసెన్స్ రెన్యూవల్ కోసం కొత్తగా 1 దరఖాస్తు రాగా, గతంలో పెండింగ్‌లో ఉన్న 9 దరఖాస్తులతో కలిపి మొత్తం 10 దరఖాస్తులు పరిశీలనకు వచ్చాయి. ఇందులో ఇప్పటికే 5 రెన్యూవల్ దరఖాస్తులకు సంబంధించిన తనిఖీలను పూర్తి చేయడం జరిగింది. పరికరాలు !! సిబ్బంది మార్పులు, స్కానింగ్ యంత్రాలు మరియు సంబంధిత సిబ్బంది వివరాల సవరణల నిమిత్తం కొత్తగా 6 దరఖాస్తులు రాగా, గతంలో ఉన్న 4 దరఖాస్తులతో కలిపి మొత్తం 10 దరఖాస్తులు నమోదయ్యాయి. వీటిలో ఇప్పటివరకు 7 కేంద్రాల క్షేత్రస్థాయి తనిఖీలు పూర్తి చేయడం జరిగింది.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలు పి.సి !! పి.ఎన్.డి.టి చట్ట నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి స్కానింగ్ కేంద్రం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో పి.సి !! పి.ఎన్.డి.టి కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు డాక్టర్ వేణు మాధవరావు డిప్యూటీ డిఎంహెచ్ఓ ఖమ్మం డాక్టర్ ఎల్ వేణుగోపాలరెడ్డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సూర్య అసిస్టెంట్ ప్రొఫెసర్ గైనకాలజీ డాక్టర్ కోటేశ్వరరావు ఐ ఎం ఏ సెక్రటరీ మరియు జాగృతి సెక్రటరీ శ్రీమతి కుమి దిని పాల్గొన్నారు,

# 20వ వార్డులో పర్యటించిన చైర్పర్సన్ సుజాసమస్యల పరిష్కారానికి తక్షణ ఆదేశాలు

**మధిర అక్టోబర్ 7 ప్రభాతవార్త**

మధిర మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలను అందించే దిశగా సమస్యలను గుర్తించి పరిష్కరించే లక్ష్యంతో వార్డుల పర్యటన కొనసాగిస్తున్నట్లు మున్సిపల్ చైర్పర్సన్ కామినేని సుజాత రామనాథం తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్ కౌన్సిలర్ బుల్లెద్దు విజయకుమారి తో కలిపి పర్యటించారు. వార్డులో డ్రైనేజీ కాలువలు వీధిదీపాలు అంతర్గత రహదారులు రాబినేటి సమస్య ఇతర అంశాలపై ప్రజలు నుండి వివరాలు సేకరించిన చైర్ పర్సన్ తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు మౌలిక సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఆమె సందర్భంగా వెల్లడించారు.



# సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్‌గా నరేష్ బాధ్యతలు

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్‌గా కె.నరేష్ అదనపు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ... జిల్లాలో సైబర్ నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పిస్తూ, ఫిర్యాదులపై వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరగాళ్లపై నిఘా పెంచి, నేరాల నివారణకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.




# ఆరోగ్య శాఖ లో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డి. రామారావు

**ఖమ్మం వైద్య విభాగం ప్రభాతవార్త**



ఖమ్మం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయ పరిధిలోని జాతీయ ఆరోగ్య మిషన్ విభాగంలో వివిధ కేటగిరీలలో ఖాళీగా ఉన్న 99 పోస్టులను కాంట్రాక్ట్ / అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి తెలిపారు.ఈ నియామక ప్రక్రియను జిల్లా కలెక్టర్ !! జిల్లా మేజిస్ట్రేట్ అధ్యక్షతన ఏర్పడిన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుంది. దరఖాస్తు స్వీకరణ తేదీలు: 08102026 నుండి 13102026 వరకు (కార్యాలయ పనివేళల్లో 5.00గం.) దరఖాస్తు చేసుకునే అవకాశం. అర్హులైన అభ్యర్థులు ఖమ్మం జిల్లా అధికారిక వెబ్‌సైట్ నుండి దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారమ్‌తో పాటు సంబంధిత విద్యార్హతలు, కుల, స్థానికత మరియు ఇతర ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను జతచేయాలి. దరఖాస్తు సమర్పించాల్సిన చిరునామా: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, రూమ్ నం. సీ1, కలెక్టరేట్ కాంప్లెక్స్ వి. వెంకటాయపాలెం, ఖమ్మం.పోస్టుల వివరాలు, విద్యార్హతలు, వయోపరిమితి, ఎంపిక నిబంధనలు తదితర పూర్తి వివరాల కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://khammam.telangana.gov.in/ ను సందర్శించాల్సిందిగా కోరడమైనది. నిర్ణీత గడువు (13102026, 5.00 శ.లీ.) ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణించబోమని స్పష్టం చేశారు.

# ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని నేడు ఖమ్మం లో భారీ ర్యాలీ

**ఖమ్మం అక్టోబర్ 7, ప్రభాత వార్త:**

కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో నేడు ఇండియా కూటమి పార్టీలు కాంగ్రెస్, సి పి ఐ, సి పి యం, సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ , సి.పి.ఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఆమ్‌ఆద్మీ,తెలంగాణ జనసమితి, సిసిఎల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి జెడ్ పి సెంటర్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నారు. సర్ పేరుతో ఓట్లను తొలగించేందుకు కేంద్రాల ఎన్నికల ప్రధాన అధికారి చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేసేందుకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల ముఖ్య నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు.

# సిఐను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు

**రఘునాథపాలెం, ప్రభాతవార్త అక్టోబర్ 7:**



రఘునాథపాలెం మండల పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ) గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ కరుణాకర్ ని జర్నలిస్టు తరఫున మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన సిఐ కరుణాకర్ కి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశాము.రఘునాథపాలెం మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం ముందడుగు వేస్తూ, మండలాన్ని అసాంఘిక కార్యకలాపాలు లేని ప్రశాంతమైన మండలంగా నిలపాలని ఈ సందర్భంగా వారిని కోరడం జరిగింది. మండలంలో చట్టాన్ని గౌరవిస్తూ, ప్రజలకు రక్షణ కల్పించేలా ముందుకు సాగాలని కోరుకుంటూ... శాంతిభద్రతల నిర్వహణలో రఘునాథపాలెం జర్నలిస్ట్ తరఫున మా పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశాము.నూతనంగా బాధ్యతలు చేపట్టిన గౌరవనీయులైన సిఐ ఎస్ఐ హృదయపూర్వక అభినందనలు..




# వన్ టౌన్ సిఐ కరుణాకర్ సేవలు అమోఘం

### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం వన్ టౌన్ సిఐ గా కరుణాకర్ విధి నిర్వహణలో అంకిత భావం తో పని చేస్తూ శాంతి భద్రతలను కాపాడుతూ ఈ ప్రాంత వాసులకు అమోఘమైన సేవలు అందించి సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. సిఐ కరుణాకర్ ఇక్కడి నుంచి బదిలీ పై వెళుతున్న సందర్భంగా బుధవారం ఆయన్ని స్థానిక పోలీసు స్టేషన్ లో శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గడిచిన నాలుగేళ్లలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అద్భుతమైన పని తీరుతో అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకున్న ఏకైక అధికారి కరుణాకర్ అని ప్రశంసించారు. ముఖ్యంగా ఎన్నికలు, పండుగల ఉత్సవాల సమయంలో సంయమనం పాటిస్తూ ఉన్నతాధికారుల మన్ననలు కూడా పొందారని గుర్తు చేశారు. ఉద్యోగ రీత్యా కరుణాకర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,బంటు నరేందర్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జేబీసీసీఐ12 ఏర్పాటుకు ఏబికేఎంఎస్ పిలుపు

### కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కార్యాచరణ

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

12వ జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ (జేబీసీసీఐ 12)ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఏబికేఎంఎస్-బిఎంఎస్ డిమాండ్ చేసింది. పశ్చిమ బెంగాల్‌లోని ఈసిఎల్ రాణిగంజ్‌లో జరిగిన ఏబికేఎంఎస్ 114వ వర్కింగ్ కమిటీ సమావేశంలో బొగ్గు కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమంపై చర్చించారు. దేశంలోని 9 రాష్ట్రాలకు చెందిన 93 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో సంస్థాగత బలోపేతం, కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్యాచరణపై నిర్ణయాలు తీసుకున్నారు. ఏబికేఎంఎస్12ను జూలై 1, 2026 నుంచే ఏర్పాటు కావాల్సి ఉన్నప్పటికీ జాప్యం జరుగుతోందని ఏబికేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ తెలిపారు. ప్రభుత్వం, యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకొచ్చి కమిటీ ఏర్పాటుకు ఉద్యమాన్ని చేపడతామని అన్నారు. బిఎంఎస్ జాతీయ నాయకుడు కే. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ఏబికేఎంఎస్ అధ్యక్షుడు సంజయ్ సింగ్ చౌదరి, ప్రధాన కార్యదర్శి సుజిత్ కుమార్ సింగ్, సుధీర్ గురుడే తదితరులు పాల్గొన్నారు.




# రాహుల్‌గాంధీ నిర్బంధం ప్రజాస్వామ్యంపై దాడి

### బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది

### కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు వెళ్తున్న ఏఐసీసీ నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీతో పాటు విపక్ష నేతలను పోలీసులు నిర్బంధించడం ప్రజాస్వామ్యంపై దాడి అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఢిల్లీలో ఎన్నికల సంఘం కార్యాలయం వైపు శాంతియుతంగా నిరసనకు వెళ్తున్న రాహుల్‌గాంధీని అదుపులోకి తీసుకోవడం దురదృష్టకరమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం రాజ్యాంగం కల్పించిన హక్కులని తెలిపారు. ఎన్నికల వ్యవస్థలో అవకతవకలను వెలికితీసేందుకు రాహుల్‌గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రజలు,



యువత మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ నిర్బంధాన్ని తీవ్రంగా ఖండించిన కొత్వాల.. ప్రజాస్వామ్య విలువలు, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని అన్నారు. సీఈసీ రాజీనామా డిమాండ్‌పై ఏఐసీసీ, టీపీసీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళనలకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

# సీఐ కరుణాకర్‌కు కార్పొరేటర్ ఘన వీడ్కోలు

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

బదిలీపై వెళ్తున్న కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ ముప్పారపు కరుణాకర్‌కు బుధవారం ఘన వీడ్కోలు పలికారు. కొత్తగూడెం కార్పొరేషన్ 28వ డివిజన్ కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వన్‌టౌన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు సీఐ కరుణాకర్ చూపిన చొరవ అభినందనీయమన్నారు. పండుగలు, ఉత్సవాల సమయంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా విధులు నిర్వహించి ప్రజల



మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఉద్యోగరీత్యా బదిలీలు సహజమేనని, ఎక్కడ పనిచేసినా తనదైన ముద్ర వేయడం కరుణాకర్ ప్రత్యేకత అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో డివిజన్ ప్రముఖులు, స్థానికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగండి.. ఆలోచించండి.. అడుగు వేయండి

### సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**




సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఐపీఎస్ సూచించారు. జాతీయ సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మంత్‌లో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో "ఆగండి.. ఆలోచించండి.. అడుగు వేయండి" పోస్టర్‌ను ఆవిష్కరించారు. పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, లోన్ యాప్‌లు, ఆన్‌లైన్ షాపింగ్ పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అక్టోబర్ నెలంతా పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్, ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ర్యాలీలు, వీధి నాటకాలు, క్విజ్‌లు, సోషల్ మీడియా ప్రచారాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం అందించాలని, సైబర్ క్రైమ్ వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్ సెల్ సీఐ నరేష్, ఎస్ఐలు తిరుపతి, జుబేదాబేగం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమం సమాజ బాధ్యత

### అదనపు కలెక్టర్ విద్యాచందన

**కొత్తగూడెం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

వృద్ధుల హక్కులను కాపాడుతూ వారికి గౌరవం, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం. విద్యాచందన అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా బుధవారం కొత్తగూడెం క్లబ్‌లో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని వృద్ధులను సన్మానించారు. వృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి విలువైన సంపదని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వృద్ధులందరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వృద్ధులపై నిర్లక్ష్యం, వివక్ష, వేధింపులకు




తావులేకుండా కుటుంబ సభ్యులు, సమాజం ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వృద్ధుల ఆరోగ్యం, సామాజిక భద్రత, చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజేందర్, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, డీపీఓ అనూష, ఇతర అధికారులు, వృద్ధుల ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

# పొన్నెకంటి జయకుమారి, సంజీవరాజుకు ఘన సన్మానం

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఉపాధ్యక్షురాలు పొన్నెకంటి జయకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజును ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సమాచార కమిషనర్ దేశాల భూపాల్ ప్రసంగించారు. అనంతరం కమిటీ జాతీయ చైర్మన్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి కలిసి జయకుమారి, సంజీవరాజును శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, జాతీయ సహాయ కార్యదర్శి అన్నవరం సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 14 దరఖాస్తులు

### వికలాంగుడి వద్దకే వెళ్లి దరఖాస్తు స్వీకరించిన ఏఎంసీ

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించారు. ప్రజల నుంచి మొత్తం 14 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఓ వికలాంగుడు ప్రజావాణికి హాజరు కాగా, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఆర్. విజయానంద్ స్వయంగా ఆయన వద్దకు వెళ్లి దరఖాస్తును స్వీకరించారు. అనంతరం ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును వెంటనే పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఏఎంసీ ఆదేశించారు. వివిధ విభాగాల సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు.



# ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల క్షేత్రస్థాయి సర్వే

**365 మంది లబ్ధిదారుల గుర్తింపు**

**జి ప్లస్ టు నిర్మాణాలకు**

**త్వరలోనే భూమి పూజ**

**పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**

**మధిర అక్టోబర్ 7 ప్రభాతవార్త**

మధిర మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితా క్షేత్రస్థాయి పరిశీలన ముమ్మరంగా కొనసాగుతోంది. మున్సిపాలిటీ పరిధిలో 360 మంది లబ్ధిదారులకు ఇళ్ళను కేటాయించేందుకుగాను 22 వార్డుల పరిధిలో అభ్యర్థుల నివేదికలను రూపొందించి తగనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. వార్డుల వారీగా గతంలో గుర్తించిన నివేదికల ఆధారంగా రెండో రోజూ ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల క్షేత్రస్థాయి సర్వే కొనసాగింది. గెజిటెడ్ అధికారుల పర్యవేక్షణతో పాటు మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్లకు



సంబంధించి చేపట్టిన క్షేత్రస్థాయి సమగ్ర సర్వే కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నియమితులైన గెజిటెడ్ అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో మున్సిపల్ ప్రత్యేక బృందాలు వార్డుల వారీగా పర్యటిస్తూ క్షేత్రస్థాయి పరిశీలన కొనసాగించారు. ఈ సర్వేలో భాగంగా అధికారులు, సిబ్బంది లబ్ధిదారుల నివాసాలకు నేరుగా వెళ్లి దరఖాస్తుదారుల వివరాలు, ఇళ్ల స్థలాల స్థితిగతులు, ఆధార్ మరియు ఇతర ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తూ వివరాలను నమోదు చేశారు. వార్డుల్లో పరిశీలనకు వస్తున్న సర్వే బృందాలకు లబ్ధిదారులు పూర్తి వివరాలు మరియు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలని అధికారులు ప్రజా ప్రతినిధులు కోరారు.

**జి ప్లస్ టు నిర్మాణాలకు త్వరలోనే భూమి పూజ**

అర్హత కలిగి ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు జి ప్లస్ టు ప్రాతిపదికన మున్సిపల్ పరిధిలో నిర్మాణాలకు త్వరలోనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ చేస్తారని మండల కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ తలుపులు వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంలో స్థలాలు ఉండి అర్హులైన నిరుపేదలకు సంబంధించి గుర్తించిన నివేదికల ఆధారంగా క్షేత్రస్థాయి పరిశీలన కొనసాగుతుందని ప్రతి ఒక్కరికి పారదర్శకమైన రీతిలో ఇళ్ల కేటాయింపు జరుగుతుందని వారు తెలిపారు. ఎటువంటి ప్రలోభాలకు ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాల అందించడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు అధికారులు ప్రజాప్రతినిధులు అభివృద్ధి కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేస్తున్నారని వారు తెలిపారు.

## పోషకాహార లోపం నివారణే మా లక్ష్యం

**బిడ్డ ఎదుగుదలే అంగన్వాడి ప్రాధాన్యత**

**పోషణ మాసం వారోత్సవాల్లో సూపర్వైజర్ సత్యవతి**

**చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 7**



పోషక ఆహారం లోపాన్ని నివారించడమే మా లక్ష్యం అని సూపర్వైజర్ సత్య వతి తెలిపారు మండల పరిధిలోని తిమ్మినేని పాలెం ఒకటోవ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం వారోత్స వాలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా సత్య వతి మాట్లాడుతూ అంగన్వాడి అంటే కేవలం పిల్లలకు భోజనం పెట్టే కేంద్రం కాదని... ఒక పిల్లవాడు ఆరోగ్యం, ఎదుగుదల ,పోషణ, ప్రాథమిక విద్యకు బలమైన పునాది లాంటిదని ఆమె అన్నారు అంగనవాడి టీచర్ చేసే ప్రతి పని కంటికి కనిపించక పోయినా ..కానీ పిల్లవాడు భవిష్యత్తును మాత్రం మార్చగలరని ఆమె పేర్కొన్నారు ముఖ్యంగా పోషకార లోపం ఉన్న పిల్లలను గుర్తించడం వారి తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం తద్వారా అవసరమైన పోషకాహారాన్ని పెంచే విధంగా తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు బిడ్డ ఎదుగుదలే ప్రాముఖ్యంగా అంగన్వాడి కేంద్ర యొక్క ప్రాధాన్యతను తెలుపుతుందన్నారు గర్భిణీలు పోషకాహారం లోపం వల్ల అనేకమంది కడుపులో బిడ్డ తీవ్ర నలతగా ఉంటున్నారని అటువంటి పోషకాహారం లోపం లేకుండా గర్భం దాల్చిన దగ్గరనుంచి డెలివరీ అయ్యే వరకు అంగన్వాడీ కేంద్రంలో అందించే పోషక ఆహారాన్ని తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము ప్రభు ఉప సర్పంచ్ భూచ్చిబాబు అంగన్వాడి టీచర్ కుంభం అరుణ ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,కరిష్మా బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా క్రాంతి పథకం లబ్ధిదారుల ఎంపికపై సర్పంచుల అభ్యంతరం

**అర్హులైన పేదలకు న్యాయం చేయాలని ఎంపీడీవోకు వినతి**

**ముదిగొండ, ప్రభాత వార్త అక్టోబర్ 7 ):**



ముదిగొండ మండలంలోని వల్లాపురం, అమ్మపేట, చిరుమర్రి, మల్లన్నపాలెం, యాడవల్లి లక్ష్మీపురం, పండ్రేగుపల్లి, న్యూలక్ష్మీపురం గ్రామాల్లో ఇందిరా క్రాంతి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు కార్పొరేషన్ ద్వారా అందించే గేదెల రుణాల లబ్ధిదారుల ఎంపికపై ఆయా గ్రామాల సర్పంచులు అభ్యంతరం వ్యక్తం చేశారు.రుణాల కోసం రూపొందించిన అర్హుల జాబితాలో అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరుల పేర్లకే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని సర్పంచులు పేర్కొన్నారు. అర్హత కలిగిన నిరుపేదలు, నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగకుండా లబ్ధిదారుల జాబితాను సమగ్రంగా పరిశీలించాలని కోరారు.ఈ మేరకు ఎంపీడీవోకు సర్పంచులు వినతిపత్రం అందజేశారు. గ్రామస్థాయిలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఎంపిక చేసి, నిజమైన లబ్ధిదారులకు ఇందిరా క్రాంతి పథకం రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## కానిస్టేబుల్ ప్రసాద్ కు ఆత్మీయ వీడ్కోలు



**మధిర అక్టోబర్ 7 ప్రభాతవార్త** బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ గోర్స ప్రసాద్ ను మధిర పట్టణ ఎస్ హెచ్ ఓ దోమల రమేష్ ఎస్సైలు నవిత కిషోర్ సిబ్బంది ఘనంగా సత్కరించి వీడుకోలు పలికారు.మధిర టౌన్ పోలీస్ స్టేషన్ స్టేషన్లో గత ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న గోర్స ప్రసాద్ ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఐదేళ్లపాటు విధి నిర్వహణలో తన సహకరించిన మిత్రులకు అధికారులకు మధిర పట్టణ ప్రజలకు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టభద్రులందరూ ఓటును చేర్పించుకోవాలి

**మధిర అక్టోబర్ 7 ప్రభాతవార్త**

త్వరలో జరగబోయే పట్టపద్రుల ఎన్నికల్లో ప్రతి ఒక్క పట్టబద్రుడు ఓటు వేయాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ అంశంపై పార్టీ శ్రేణులు యువజన విభాగం నాయకులతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రులకు నిరుద్యోగులకు ఉద్యోగస్తులకు ఇచ్చిన ఏ హామీని కూడా అమలు చేయకుండా అందర్నీ మోసం చేశారని అన్నారు. ప్రతి గ్రామంలో పట్టణంలో ఉన్న పట్టభద్రుల ఓట్లను నమోదు చేసే విధంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మాజీ పట్టణ అధ్యక్షులు పల్ల బోతూ వెంకటేశ్వరరావు మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు మాజీ మండల




ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ చావా వేణుబాబు సర్పంచ్ కంచం గోపి కౌన్సిలర్ వైవిఅప్పారావు ఉమామహేశ్వర్ రెడ్డి ఆళ్ల నాగబాబు వంకాయలపాటి నాగేశ్వరరావు భువనగిరి నారాయణ వేల్పుల శివ ముత్తవరపు ప్యారి పరిష శ్రీనివాసరావు చీదిరాళ్ల రాంబాబు పల్లపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి లాభాల్లో 35 శాతం కార్మికులకు ఇవ్వాలి

**మణుగూరు, ప్రభాతవార్త అక్టోబర్ 07:**



సింగరేణి 2025-26 ఆర్థిక సంవత్సర లాభాల్లో 35 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని, 12వ వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులకు ఉచిత గృహ స్థలాల పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. సమావేశంలో సీఐటీయూ మణుగూరు ఏరియా బ్రాంచ్ నాయకులు వల్లూరు వెంకటరత్నం, మాచరపు లక్ష్మణరావు, విల్సన్ రాజ్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ ను పరామర్శించిన సండ్ర

**కల్లూరు, అక్టోబర్ 07, ప్రభాతవార్త**

ప్రముఖ దిన పత్రిక (ఈనాడు ) రిపోర్టర్ బలరాం వారి ఇం టి వద్ద ఆకస్మికంగా మెట్ల మీదనుండి జారి పడటంతో కాలు విరగడం తో చికిత్స కోసం ఖమ్మంలోని పీఎస్వీ. ప్రసాద్ హాస్పిటల్ నందు వైద్యం చేపించుటంగా అనుచరుల ద్వారా విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సండ్ర. వెంకట వీరయ్య పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్స్ తో చర్చించి తగిన విధంగా వైద్యం చేయాలని సూచించి తగు వైద్య సేవలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## యడ్ల పాపయ్య మృతికి బీఆర్ఎస్ గ్రామ శాఖ ఘన నివాళి

**కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**

**ముదిగొండ, ప్రభాతవార్త అక్టోబర్ 7:**

ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన ఎడ్ల పాపయ్య అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల బాణాపురం బీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పాపయ్య పార్థివదేహాన్ని సందర్శించిన పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు మాట్లాడుతూ. యడ్ల పాపయ్య మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలుస్తారని, కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చినా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాణాపురం బీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొని యడ్ల పాపయ్యకు ఘనంగా నివాళులర్పించారు.



వార్త



# మా ఊరి తీపి గుర్తు..!!

**వందేళ్ల రావిచెట్టు.. ఓ తరం చరిత్రకు ఆనవాలు..!!**

**గోపాలకుంట చెరువు చెంతన జ్ఞాపకంగా నిలిచిన మహావృక్షం**

**అక్కడ ఆలయ ఆనవాళ్లు కనుమరుగైనా.. తరాల జ్ఞాపకాలను మోస్తున్న రావిచెట్టు**

**"పడమట నర్సాపురం".. పెద్దల మదిలో అసలు ఊరు అక్కడే..!**

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 7:

ఊరు మారింది.. కాలం మారింది.. మనుషులు మారారు.. కానీ కొన్ని జ్ఞాపకాలు మాత్రం కాలగర్భంలో కలిసిపోవు. ఒకప్పుడు తమ చిన్ననాటి ప్రపంచంగా ఉన్న ప్రదేశాలు.. అక్కడి చెట్లు.. గుళ్లు.. చెరువులు.. దారులు.. పెద్దల మనసుల్లో ఎప్పటికీ చెరిగిపోని ముద్రలుగా నిలిచిపోతాయి. అలాంటి తీపి జ్ఞాపకానికి ప్రతీకగా నిలుస్తోంది మండలంలోని పడమట నర్సాపురం గోపాలకుంట చెరువు సమీపంలో ఉన్న వందేళ్ల క్రితం నాటి రావిచెట్టు......



### చెట్టు నీడలోనే ఓ తరం జీవితం..

వందేళ్లకు పైగా కాలం చూసిన ఈ రావిచెట్టు.. ఎన్నో తరాల జీవితాలకు సాక్ష్యంగా నిలిచింది. ఒకప్పుడు ఈ చెట్టు సమీపంలోనే దేవాలయం కూడా ఉండేదని పెద్దలు గుర్తుచేసుకుంటారు. గోపాలకుంట చెరువు పక్కన ఉన్న ఈ ప్రాంతం అప్పట్లో ఊరి ప్రజలకు ఆధ్యాత్మికంగా, సామాజికంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రదేశంగా ఉండేదని చెప్పుకుంటారు. కాలం గడిచింది.. ఊరు మారింది.. నిర్మాణాలు కనుమరుగయ్యాయి. ఆ దేవాలయానికి సంబంధించిన ఆనవాళ్లు సైతం క్రమంగా చెరిగిపోయాయి. కానీ అప్పటి జ్ఞాపకాలను తన వేర్లలో దాచుకున్నట్టుగా ఆ రావిచెట్టు మాత్రం ఇప్పటికీ అక్కడే నిలిచి ఉంది.

### ఆలయం పోయింది.. ఆనవాళ్లు పోయాయి.. జ్ఞాపకం మాత్రం మిగిలింది..!!

ఒకప్పుడు దేవాలయం ఉన్న ప్రదేశం.. పక్కనే గోపాలకుంట చెరువు.. దాని చెంతనే విస్తరించిన రావిచెట్టు.. ఇవన్నీ అప్పటి నర్సాపురం జీవితంలో భాగమని పెద్దలు చెబుతుంటారు. పూజలు.. పండుగలు.. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సందడిగా ఉండే ఆ ప్రదేశం ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. దేవాలయం లేదు.. పాత నిర్మాణాల ఆనవాళ్లు లేవు.. అప్పటి మనుషులు లేరు.. కానీ ఆ రోజులను గుర్తుచేసే రావిచెట్టు మాత్రం మిగిలింది.

అందుకే పెద్దవాళ్ళు ఆ చెట్టును చూసినప్పుడల్లా "అసలు మా ఊరు అక్కడే.. ఆ చెట్టు దగ్గరే మా చిన్ననాటి ప్రపంచం" అంటూ గతాన్ని గుర్తు చేసుకుంటారు.

### ఓ చెట్టు కాదు.. ఓ తరం జ్ఞాపకం..

ఆ రావిచెట్టు కింద ఎన్నో తరాల ముచ్చట్లు సాగాయి. పెద్దలు సేదతీరారు.. పిల్లలు ఆటపాటలతో సందడి చేశారు. గ్రామీణ జీవితంలోని ఎన్నో మధుర ఘట్టాలు ఆ చెట్టు నీడలోనే సాగాయి. చిన్ననాటి ఆ రోజులను చూసిన వారు ఇప్పుడు వయో వృద్ధులయ్యారు. కొందరు ఈ లోకంలోనే లేరు. ఇళ్లు మారాయి.. కుటుంబాలు మారాయి.. ఊరి రూపురేఖలు మారిపోయాయి. కానీ ఆ చెట్టు మాత్రం నాటి జ్ఞాపకాలను నేటి తరానికి అందిస్తున్న సజీవ ఆనవాలుగా నిలిచింది.

### పెద్దల మదిలో.. అసలు ఊరు అక్కడే..!!

నేటి నర్సాపురం ఎంతగా విస్తరించినా.. పెద్దల మనసుల్లో మాత్రం అక్కడే "పడమట నర్సాపురం అసలు ఊరు". అక్కడి ప్రతి దారిలో ఓ జ్ఞాపకం.. ప్రతి మలుపులో ఓ కథ.. ప్రతి ప్రదేశంలో ఓ అనుబంధం దాగి ఉంది.

ముఖ్యంగా గోపాలకుంట చెరువు దగ్గర ఉన్న ఈ రావిచెట్టు.. గతానికి వర్తమానానికి మధ్య ఓ వంతెనలా నిలిచింది. పిల్లలుగా ఆ చెట్టు చుట్టూ తిరిగిన వారు.. ఇప్పుడు తమ పిల్లలు, మనవళ్లకు ఆ చెట్టు గురించి చెబుతున్నారు. "ఆ చెట్టు ఉన్న చోటే అప్పట్లో మా ఊరు.. అక్కడే దేవాలయం ఉండేది.. మా ఊరి పెద్దలు అక్కడే కలుసుకునేవారు" అంటూ నాటి సంగతులను గుర్తుచేస్తున్నారు.

### ఒక్కసారి అక్కడికి వెళితే చాలు..

ఆ రావిచెట్టు దగ్గరకు ఒక్కసారి వెళితే చాలు.. వయసు ఎంత పెరిగినా మనసు మాత్రం చిన్ననాటి రోజుల్లోకి వెళ్లిపోతుందని అప్పట్లో పెద్దవాళ్ళు చెప్పుకునేవారు. గోపాలకుంట చెరువు గాలి.. మట్టి వాసన.. చెట్టు నీడ.. పాత జ్ఞాపకాలు.. అన్నీ కలసి ఓ మధురమైన అనుభూతిని కలిగిస్తాయి. ఎన్నో ఏళ్లుగా ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. తరాలనాటి ఆ మహావృక్షం కేవలం ఓ చెట్టు కాదు.. ఓ ఊరి చరిత్రకు సజీవ సాక్ష్యం. ఒకప్పుడు తన పక్కనే ఉన్న దేవాలయం కనుమరుగైనా.. ఊరు లేకపోయినా..ఆ కాలాన్ని చూసిన రావిచెట్టు మాత్రం నేటికీ నిలిచి ఉంది.

# మహిళా భవనాన్ని పరిశీలించిన పంచాయతీరాజ్ కమిషనర్

**ప్లాస్టిక్ నివారణకు క్లాత్ బ్యాగుల పంపిణీకి శ్రీకారం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా భవనాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీమతి దివ్య దేవరాజన్ బుధవారం రాత్రి పరిశీలించారు. గ్రామంలో నిర్మించిన మహిళా భవనాన్ని పరిశీలించిన కమిషనర్ భవన నిర్మాణ నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యతా ప్రమాణాలతో భవనాన్ని నిర్మించినందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డిని అభినందించారు. మహిళల సమావేశాలు, మహిళా సంఘాల కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు. ఇకపై గ్రామంలోని మహిళలు తమ సమావేశాలను ఈ భవనంలోనే నిర్వహించుకోవాలని సూచించారు. మహిళలకు అవసరమైన కార్యక్రమాలకు భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ నివారణకు క్లాత్ బ్యాగుల పంపిణీప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో క్లాత్‌తో



తయారు చేసిన బ్యాగులను గ్రామస్తులకు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామస్తులకు పంపిణీ చేయనున్న క్లాత్ బ్యాగులను కమిషనర్ పరిశీలించారు. అనంతరం సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో తయారు చేసిన క్లాత్ బ్యాగులను కమిషనర్ దివ్య దేవరాజన్ చేతుల మీదుగా గ్రామస్తులకు అందజేశారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి, పునర్వినియోగించుకునే క్లాత్ బ్యాగులను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణకు చర్యలు చేపట్టడాన్ని అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీమతి విద్యా చందన, డీపీఓ అనూష, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాగలక్ష్మి, ఎంపీడీఓ జమలారెడ్డి, ఎంపీఓ రామకృష్ణ, ఉప సర్పంచ్ పున్నా రెడ్డి, పీఆర్‌డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ చారి, మహిళా సంఘాల వీఓలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి తీసుకొచ్చే రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**8/12 శాతం లోపు తేమ ఉండేలా పత్తిని సిద్ధం చేసుకోవాలి**

**జిల్లాలో 8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై**

**129 రైతు వేదికల్లో మాయిశ్చర్ మీటర్లతో తేమ శాతం పరీక్షించుకోవాలి**

**కౌలు రైతులు తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

ఖమ్మం వ్యవసాయం అక్టోబర్07: (ప్రభాతవార్త)





2026-27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తిని కనీస మద్దతు ధర క్రింద విక్రయించేందుకు రైతులు పత్తిని నాణ్యతా ప్రమాణా లకు అనుగుణంగా సిద్ధం చేసుకుని తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి కొనుగోళ్ల సమయం లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. 8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై :2026-27 సీజన్‌లో ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోళ్ల కోసం 8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం, మద్దులపల్లి, మధిర, వైరా ప్రాంతాల్లోని నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు పత్తిని తీసుకువచ్చే ముందు తమకు సంబంధించిన కొనుగోలు కేంద్రం, జిన్నింగ్ మిల్లు వివరాలను ముందుగానే తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. నోటిఫై చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి కనీస మద్దతు ధర ప్రయోజనం పొందాలని తెలిపారు. తేమ శాతాన్ని ముందుగానే పరీక్షించుకోవాలి:పత్తిలో తేమ శాతం నాణ్యత, ధరపై ప్రభావం చూపుతున్నందున రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చే ముందు తేమ శాతాన్ని తప్పనిసరిగా పరీక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 129 రైతు వేదికల్లో మాయిశ్చర్ మీటర్ల ద్వారా పత్తిలో తేమ శాతాన్ని పరీక్షించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. రైతులు తాము పండించిన పత్తిని సాధ్యమైనంత వరకు 8 శాతం లోపు తేమ ఉండేలా ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. 8 శాతానికి మించి తేమ ఉన్నప్పుడు ప్రతి అదనపు ఒక్క శాతం తేమకు రూ. 86.67 చొప్పున ధరలో తగ్గింపు ఉంటుందని అధికారులు తెలిపారు. పత్తిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసుకుని తీసుకురావడం ద్వారా ధరలో కోతను నివారించవచ్చని అన్నారు. కౌలు రైతులు తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసుకోవాలి:కౌలు రైతులు సిసిఐ ద్వారా కనీస మద్దతు ధర క్రింద పత్తిని విక్రయించేందుకు అవసరమైన తాత్కాలిక రిజిస్ట్రేషన్ (టెంపరరీ రిజిస్ట్రీ) ప్రక్రియను ముందుగానే పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి లేదా జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. సిసిఐ ద్వారా పత్తి విక్రయించే సమయంలో రైతు ఆధార్ ధృవీకరణ తప్పనిసరిగా చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. బయోమెట్రిక్ ద్వారా ఆధార్ ఆథెంటికేషన్ చేయించుకోవాలని, వేలిముద్రలు సరిపోని సందర్భాల్లో ఐరిస్ స్కాన్, ముఖ ధృవీకరణ లేదా ఓటిపి విధానం ద్వారా ఆధార్ ధృవీకరణ చేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఓటిపి విధానం వినియోగించాలంటే ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం అయి ఉండాలని సూచించారు. ఆధార్ నంబర్ లేని రైతులు ఆధార్ నమోదు గుర్తింపు పత్రంతో పాటు పాన్ కార్డు, పాస్‌పోర్ట్, ఓటరు గుర్తింపు కార్డు, ఫోటోతో కూడిన బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ప్రభుత్వం గుర్తించిన ఇతర గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. కపాస్ కిసాన్' యాప్ ద్వారా స్లాట్ బుకింగ్:2026-27 సీజన్‌లో సిసిఐ ద్వారా కనీస మద్దతు ధర క్రింద పత్తిని విక్రయించేందుకు రైతులు 'కపాస్ కిసాన్' మొబైల్ యాప్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. మొబైల్ నంబర్, ఓటిపి ద్వారా యాప్‌లో లాగిన్ అయి సిసిఐ కి పత్తి విక్రయించేందుకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు కేంద్రాల వివరాలు, పత్తి విక్రయ వివరాలు, తక్పట్టి, చెల్లింపులు తదితర వివరాలను తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. రైతులందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని కనీస మద్దతు ధర పథకం ప్రయోజనాలను పొందాలని సూచించారు. రైతుల సందేహాల నివృత్తికి వాట్సాప్ హెల్ప్‌లైన్ 8897281111, 'కపాస్ కిసాన్' యాప్ టోల్‌ఫ్రీ నంబర్ 18005995779 ను సంప్రదించాలని తెలిపారు. పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు:పత్తి కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, రైతులకు నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, కొనుగోలు కేంద్రాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ముందుగానే అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు కూడా చివరి సమయంలో ఇబ్బందులు పడకుండా తేమ శాతాన్ని పరీక్షించుకోవడం, అవసరమైన రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవడం, ఆధార్ ధృవీకరణకు సంబంధించిన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవడం, తమకు సంబంధించిన జిన్నింగ్ మిల్లు/కొనుగోలు కేంద్రం వివరాలను తెలుసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పల్మనాలజీ సేవలు భేష్

**శ్వాశ ఆగిపోతే ప్రాణమే లేదు...**

**ఊపిరితిత్తుల వ్యాధులకు సకాలంలో వైద్యం..**

**క్షయ నియంత్రణలో కీలక సేవలు**

**పేద,మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రే పెద్ద అండ**

ఖమ్మం వైద్య విభాగం, ప్రభాతవార్త



ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని పల్మనాలజీ విభాగం ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వైద్య సేవలు అందిస్తూ అండగా నిలుస్తోంది. శ్వాస సంబంధిత సమస్యలు, దీర్ఘకాలిక దగ్గు,క్షయ అనుమానం తదితర సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యుల పర్యవేక్షణలో అవసరమైన పరీక్షలు, చికిత్స అందుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక ఖర్చుతో కూడుకున్న వైద్య సేవలను భరించలేని పేద,మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయి. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి నిత్యం 100 నుండి 150 పైగా పల్మనాలజీ సేవలు చెస్ట్ దగ్గు,శ్వాశ,ఊపిరి తిత్తుల సమస్య వివిధ రకాల బాధలతో వస్తున్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించే చికిత్స పై ఎంతో నమ్మకంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండే కాక కోదాడ సూర్యాపేట నల్లగొండ వరంగల్ మహబూబాబాద్ అదేవిధంగా పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుండి కూడా బాధితులు వస్తున్నారంటే వైద్యులు ఎంత నిబద్ధతతో వైద్య సేవలు అందిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. గతంలో వైద్య విధాన పరిషత్ లో ఉన్నప్పుడు అంకితభావంతో సకాలంలో వైద్య సేవ అందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎన్నో ప్రశంశలు సొంతం చేసుకుంది. మెడికల్ కళాశాలగా రూపాంతరం చెందిన అనంతరం మరింత స్పీడ్ గా వైద్య సేవలు అందించాలని దృఢ సంకల్పంతో ఐదుగురు పల్మనాలజీ డాక్టర్స్ తో అందుబాటులో ఉంచి విస్తృత సేవలు అందిస్తుంది ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి.

### ఊపిరితిత్తుల వ్యాధులకు ప్రత్యేక వైద్యం

ప్రస్తుతం వాతావరణ మార్పులు, కాలుష్యం, పొగతాగడం, అలర్జీలు తదితర కారణాలతో శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొనే వారి సంఖ్య పెరుగుతోంది. దీర్ఘకాలిక దగ్గు, ఆయాసం, ఛాతీలో ఇబ్బంది, కఫం వంటి లక్షణాలతో వచ్చే రోగులను పల్మనాలజీ విభాగంలో వైద్యులు పరిశీలించి, అవసరమైన పరీక్షలు చేయించి తగిన చికిత్స అందిస్తున్నారు.

### క్షయ వ్యాధి గుర్తింపులో కీలక పాత్ర

క్షయ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు పట్టడం, కఫంలో రక్తం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదని అంటున్నారు డాక్టర్స్. ఇలాంటి లక్షణాలతో వచ్చే వారికి వైద్యుల సూచనల మేరకు అవసరమైన పరీక్షలు నిర్వహించడం,వ్యాధి నిర్ధారణ అయితే సంబంధిత చికిత్సను కొనసాగించి క్షయ వ్యాప్తిని నియంత్రిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా క్షయ వ్యాధిని నివారణ లో వైద్యుల కృషి తో ముందు వరుసలో ఉండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎన్నో ప్రశాంశలు అందుకున్న చరిత్ర ఈ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఉండడం విశేషం.

### పేదలకు ప్రభుత్వ వైద్యం భరోసా..

ఊపిరితిత్తుల వ్యాధులకు దీర్ఘకాలిక చికిత్స అవసరమయ్యే సందర్భాలు ఉంటాయి. ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయించడం ఆర్థికంగా భారంగా మారే కుటుంబాలకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సేవలు ముఖ్యమైన ఆధారంగా నిలుస్తున్నాయి. వైద్యుల సలహాలు, పరీక్షలు,మందుల వినియోగంపై అవగాహన వంటి అంశాల్లో రోగులకు మార్గనిర్దేశం చేయడం ద్వారా చికిత్సను సక్రమంగా అందిస్తూ పేద,మధ్యతరగతి కుటుంబ ప్రజలకు వైద్యులు భరోసా కల్పించడంతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పై నమ్మకం పెరుగుతుంది.

### సకాలంలో వైద్యం..వ్యాధిపై నియంత్రణ...

పల్మనాలజీ విభాగం ద్వారా రోగులకు సకాలంలో వైద్యం అందడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి ద్వారా పెను ముప్పు కలగకుండా చూస్తున్నారు వైద్యులు. ముఖ్యంగా ప్రజలు కూడ దీర్ఘకాలిక దగ్గు లేదా శ్వాస సమస్యలను సాధారణమైనవిగా భావించకుండా నెలల తరబడి నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు.

### వైద్యుల సేవలకు రోగుల అభినందనలు..

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పల్మనాలజీ సేవలను వినియోగించుకుంటున్న రోగులు వైద్యులు అందిస్తున్న వైద్య సలహాలు,చికిత్స పట్ల ప్రజలు పల్మనాలజీ వైద్యులపై విశ్వాసం వ్యక్తపరుస్తూ అభినందనలు తెలుపుతున్నారు. రోగులకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలను మరింత విస్తరించి,అవసరమైన సౌకర్యాలను బలోపేతం చేస్తే జిల్లాలోని మరింత మంది ప్రజలకు ప్రయోజనం కలిగే అవకాశం ఉన్నదని ఆశబావం వ్యక్త పరుస్తున్నారు.



ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పల్మనాలజీ సేవలు అందుతున్న నేపథ్యంలో రోగుల అవసరాలకు అనుగుణంగా సిబ్బంది, వైద్య పరికరాలు, పరీక్షా సౌకర్యాలు, మందుల లభ్యత వంటి అంశాలను ఇంకా నిరంతరం బలోపేతం చేయడం . ముఖ్యంగా క్షయ, ఆస్తమా, ఇతర దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

మొత్తంగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పల్మనాలజీ విభాగం అందిస్తున్న సేవలు ఊపిరి తిత్తుల వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు ఉపయోగకరంగా మారు తున్నాయి. సకాలంలో పరీక్షలు, వైద్యుల సూచనలు పాటించడం, మందులను పూర్తి కోర్సుగా వినియోగించడం ద్వారా అనేక ఊపిరితిత్తుల వ్యాధులను నియంత్రించే అవకాశం ఉంది. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి వైద్యులు సూచిస్తున్నారు.



**వ్యాధికి అనుగుణంగా చికిత్స అందిస్తున్నాం : డాక్టర్ మోనిక,పర్మనాలజీ విభాగ ఇన్‌చార్జి హెచ్ఓడీ:**

పర్మనాలజీ విభాగానికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, దీర్ఘకాలిక దగ్గు, ఆస్తమా, సీఓపీడీ, న్యుమోనియా వంటి వివిధ శ్వాసకోశ సమస్య లతో రోగులు వస్తుంటారు. రోగి సమస్యను పూర్తిగా పరిశీలించి అవస రమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధికి అనుగుణంగా చికిత్స అంది స్తున్నాం. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో ఉపయోగకరం."



**శ్వాసకోశ వ్యాధులను నిర్లక్ష్యం.. డాక్టర్ నియాజ్ ఫర్హాత్ పర్మనాలజీ ఎండీ:**

శ్వాసకోశ వ్యాధులను నిర్లక్ష్యం చేయ కుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. ఆధునిక వైద్య విధానాల ద్వారా రోగి సమస్యను గుర్తించి తగిన చికిత్స అందిస్తున్నాం. ఆస్తమా, అలర్జీలు, సీఓపీడీ, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలకు అవసరమైన వైద్య సలహాలు, చికిత్స అందుబాటులో ఉన్నాయి. రోగులు వైద్యుల సూచనలను పాటిస్తే శ్వాసకోశ సమస్యలను నియంత్రించుకోవచ్చు.



**ఊపిరి తిత్తుల సమస్య ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి : డాక్టర్. గోపగాని సురేందర్**

దగ్గు ఎక్కువ కాలం కొనసాగడం, కఫం, ఆయాసం, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నప్పుడు స్వయంగా మందులు వాడకుండా వైద్యులను సంప్రదించాలి. క్షయతో పాటు ఆస్తమా, సీఓపీడీ, ఇతర ఊపిరితిత్తుల సమస్యలను కూడా సరైన పరీక్షల ద్వారా గుర్తించాలి. వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా తీసుకోవడం చాలా ముఖ్యం.




## నూతన టౌన్ సీఐ సట్ల రాజుకు సత్కారం

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 07:**



భద్రాచలం టౌన్ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సట్ల రాజును ఎస్కేటీ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీఐ సట్ల రాజుకు శాలువా కప్పి సత్కరించిన దోసపాటి పిచ్చేశ్వరరావు, సీతారాముల చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.నూతన బాధ్యతల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు

## కలెక్టరేట్ నిరసనను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు

**పినపాక,ప్రభాత వార్త,అక్టోబర్ 07.**



నేడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని. కార్యకర్తలు నాయకులు విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జానంపేట గ్రామంలో ఆయన బుధవారం మాట్లాడుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపుమేరకు ఈ నిరసన కార్యక్రమానికి ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఎస్ఐఆర్ కార్యక్రమంలో జరుగుతున్న అవకతవకలపై కేంద్ర ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసనలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అయన కోరారు.

## ఆటో డ్రైవర్లు, యువతకు సైబర్ నేరాలపై అవగాహన

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 07:**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అశ్వాపురం పోలీసులు సూచించారు. అశ్వాపురం సీఐ సీహెచ్. ఎల్లయ్య ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో ఏఎస్ఐ రామచంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, యువతకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న మోసపూరిత విధానాలను వివరించారు.గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్,సందేశాలు, అనుమానాస్పద లింకులకు స్పందించవద్దని సూచించారు.బ్యాంకు ఖాతా వివరాలు,ఓటీపీ, ఏటీఎం పిన్,పాస్‌వర్డ్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు.సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు ఆటో డ్రైవర్లు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంగన్వాడీల ద్వారా తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత

### 9వ పోషణ మాసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 07:**

అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు,బాలింతలు, చిన్నారులకు అందుతున్న పోషకాహారం,ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే,తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు సూచించారు.అశ్వాపురం రైతు వేదికలో అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ పోషణ మాసం - మన అంగన్వాడీ.. మన బాధ్యత కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా గర్భిణీలకు నిర్వహించిన సామూహిక శ్రీమంత వేడుకలో పాల్గొని వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.గర్భధారణ సమయంలో మహిళలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.తల్లి ఆరోగ్యమే బిడ్డ ఆరోగ్యానికి పునాది అని పేర్కొన్నారు.అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను ఎమ్మెల్యే



పరిశీలించారు. ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు తదితర పోషకాహార పదార్థాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా లభించే పౌష్టికాహారాన్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి ఎమ్మెల్యే స్వయంగా అక్షరాలు దిద్దించారు. బాల్యంలోనే పిల్లలకు పోషకాహారంతో పాటు విద్య, పరిశుభ్రత,మంచి అలవాట్లపై అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు .గర్భిణీలు,బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులకు ఆరోగ్యం,పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ సిబ్బంది సేవలను అభినందించారు.పినపాక నియోజకవర్గంలో మహిళలు,చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు, పిల్లలకు అనుకూలమైన వాతావరణం, గర్భిణీలు, బాలింతలకు అవసరమైన సేవలు అందేలా అధికారులతో సమన్వయం చేసుకుంటామని చెప్పారు. మన అంగన్వాడీ.. మన బాధ్యత అనే నినాదం ప్రతి కుటుంబానికి చేరేలా పోషణ మాసం కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వ శాఖలు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవో ముత్యాలరావు, తహసిల్దార్ సూర్యప్రకాష్, అంగన్వాడీ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి రమేష్ బాబు,గాది కేశవరెడ్డి,ఊస అనిల్,ఆవుల రవి,సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు ,ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గర్భిణీలు,బాలింతలు, మహిళలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

### ఎస్ఐఆర్ లో తప్పులు జరుగుతున్నాయి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

**పినపాక,ప్రభాత వార్త,అక్టోబర్ 07.**

ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకద్యిమాండ్ చేశారు. జానంపేటలో సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ కొనసాగుతున్న ప్రక్రియలో పలు తప్పులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి, నిబంధనల అమలు ఎంతో కీలకమని అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పులు



చోటుచేసుకుంటున్నాయని,దీనివల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లోపాలను సమగ్రంగా పరిశీలించి,వాటిని వెంటనే సరిదిద్దాలని కనకయ్య కోరారు. ప్రక్రియకు సంబంధించి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని,వారి అభ్యంతరాలను, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని అన్నారు.ప్రజల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఎన్నికల ప్రక్రియలో జరుగుతున్న పరిణామాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని,తప్పులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు.సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న,మండల కార్యదర్శి గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మడివి రమేష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం ఎంబిబిఎస్ లో సీటు దక్కించుకోన్న ఏడుల్ల బయ్యారం గ్రామానికి చెందిన శ్రీరామ్ నివేదన్ కు అన్నారపు కనకయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు.వైద్య వృత్తిలో నైపుణ్యాన్ని సాధించి భవిష్యత్తులో ఏజెన్సీలోని గిరిజన ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

## పోస్ట్ ఆఫీస్ ఇన్సూరెన్స్‌పై నిరుపేదలకు న్యాయం చేయాలి

### ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌కు బీమా సాయం అందించాలి.

### సీపీఎం నాయకులు దండి రాములు డిమాండ్

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 07:**

పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇన్సూరెన్స్ చేసుకున్న నిరుపేదలు, ఉపాధి హామీ కూలీలకు ప్రమాదాలు జరిగినప్పుడు బీమా సాయం అందించి భరోసా కల్పించాలని సీపీఎం మండల నాయకులు దండి రాములు కోరారు.మల్లెలమడుగు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఇటీవల ప్రమాదానికి గురై




కాలు విరగడంతో ఆపరేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోస్ట్ ఆఫీస్ ద్వారా తీసుకున్న ఇన్సూరెన్స్ కింద సాయం పొందేందుకు సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ సరైన స్పందన లభించలేదని ఆరోపించారు.పోస్ట్ ఆఫీస్‌లో ఇన్సూరెన్స్ కడితే ప్రమాదాలు, అనుకోని ఘటనల సమయంలో ఆర్థికంగా కొంతమేర అండగా ఉంటుందనే నమ్మకంతో పేదలు, కూలీలు బీమా పాలసీలు తీసుకుంటున్నారని దండి రాములు పేర్కొన్నారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో క్లెయిమ్ విషయంలో అధికారులు స్పందించకపోతే ప్రజల్లో బీమాపై నమ్మకం సన్నగిల్లే అవకాశం ఉందన్నారు.ఈ విషయంపై పోస్ట్ ఆఫీస్ సిబ్బందిని పలుమార్లు సంప్రదించగా జిల్లా మేనేజర్‌ను సంప్రదించాలని ఫోన్ నంబర్ ఇచ్చారని, అయితే ఆ నంబర్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందన లేదని తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత పోస్ట్ ఆఫీస్ అధికారులు స్పందించి ప్రమాదానికి గురైన ఫీల్డ్ అసిస్టెంట్‌కు నిబంధనల ప్రకారం ఇన్సూరెన్స్ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని దండి రాములు డిమాండ్ చేశారు. అలాగే బీమా పాలసీలు తీసుకున్న పేదలకు క్లెయిమ్ ప్రక్రియపై స్పష్టమైన సమాచారం అందించి, ప్రజల్లో పోస్ట్ ఆఫీస్ ఇన్సూరెన్స్‌పై నమ్మకం కల్పించాలని కోరారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు

## మణుగూరులో తహసీల్దార్లతో

## పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 07:**



మణుగూరుల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పినపాక నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మణుగూరు, అశ్వాపురం, పినపాక, బూర్గంపాడు, ఆళ్లపల్లి, కరకగూడెం, గుండాల మండలాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఆయన మండలాల వారీగా వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి అందడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవలందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా పినపాక నియోజకవర్గంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారీగా రివ్యూ నిర్వహించారు. నిర్మాణ దశల్లో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేసి, పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని అన్నారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలని, ఆహార భద్రతకు ఏ కుటుంబం దూరం కాకూడదని స్పష్టం చేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు సామాజిక భద్రతా పింఛన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్థిక సహాయం కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు వెంటనే నిధులు మంజూరయ్యేలా చూడాలని అన్నారు. రైతులు తమ భూ రికార్డుల సవరణలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, భూ వివాదాల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రానివ్వకుండా నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కరించాలని అన్నారు. సీఎంఆర్ఎఫ్ అండ్ గిరిజన సంక్షేమం: అనారోగ్యంతో బాధపడుతూ సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకున్న వారికి అత్యవసర ఆర్థిక సాయం అందేలా సహకరించాలని, నియోజకవర్గంలోని గిరిజన కుటుంబాల సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏడు మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి ఆసుపత్రిలో స్వచ్ఛతా కార్యక్రమం

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 07, ప్రభాతవార్త :**




ఇల్లందు ఏరియాలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛతా ప్రత్యేక కార్యక్రమం-6ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఓ టు జీఎం జాకీర్ హుస్సేన్, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో ఉపయోగించిన




మందుల ఖాళీ కవర్లు, సీసాలు తదితర వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెత్త బుట్టల్లో వేయాలని తెలిపారు. పరిశుభ్రతను నిరంతరం పాటిస్తూ స్వచ్ఛతను ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమానికి పర్యావరణ అధికారి నరసింహారావు అధ్యక్షత వహించారు. డీవైఎం డాక్టర్ శారదాదేవి, డాక్టర్ మురళీమోహన్, ఆసుపత్రి సిబ్బంది, క్లర్కులు, ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొని ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేశారు.

## కే ఓ సి కార్మికుల బకాయిలు చెల్లించాలి

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 07, ప్రభాతవార్త :**



కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో పనిచేసిన ఓబీ కార్మికులకు ఎల్ఎస్ఎన్ కంపెనీ చెల్లించాల్సిన వేతనాలు, పీఎఫ్, బోనస్ తదితర బకాయిలను వెంటనే చెల్లించేలా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఐఎఫ్‌టీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఇల్లందు జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్యకు వినతిపత్రం అందజేసింది. కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై జీఎం సానుకూలంగా స్పందిస్తూ కార్మికులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌సీసీడబ్ల్యూయూ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ. రాసుద్దిన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోడేటి నాగేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ పాల్గొన్నారు.

## ఇసుక లారీల దారి బంద్ చేయాలి

### మణుగూరులో మాజీ ఎమ్మెల్యే రేగా ధర్నా

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 07:**

మణుగూరు మండలంలోని గుట్ట మల్లారం ప్రాంతంలో ఇసుక లారీల రాకపోకల వల్ల పెరిగిన దుమ్ము, ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ బీ ఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నాయకులు రిజర్వ్ ఫారెస్ట్ అటవీ మార్గాన్ని మూసివేసి ధర్నా చేపట్టారు. రోడ్లపై నీళ్ల చల్లి దుమ్ము ధూళి నివారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ... రిజర్వ్ ఫారెస్ట్ ద్వారా ఇసుక రవాణా చేసేందుకు అటవీ శాఖ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు ఉన్నాయో ఈ నెల 10వ తేదీన స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీల నుంచి వసూలు చేస్తున్న డబ్బులను ఎక్కడ జమ చేస్తున్నారో లెక్కలు చెప్పాలన్నారు. ఇసుక గుత్తేదారులకు వత్తాసు పలుకుతున్న అధికారులపై భవిష్యత్తులో చర్యలు తప్పవని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న గుత్తేదారులు జైలుకు వెళ్లక తప్పదని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పిల్లల భవిష్యత్తు పునాదికి అంగన్వాడీ కేంద్రాలు కీలకం

### శాసనసభ్యులు మట్టారాగమయి దయానంద్ విజయ్ కుమార్

**పెనుబల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త**



పిల్లల భవిష్యత్తు పునాదికి అంగన్వాడీ కేంద్రాలు కీలకమని శాసనసభ్యులు మట్టారాగమయి దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. పోషణ మాస సందర్భంగా కల్లూరు ప్రాజెక్టు పరిధిలో నిర్మల జ్యోతి అధ్యక్షతన పెనుబల్లి మండలంలో వీఎం బంజర్ సప్తపది ఫంక్షన్ హాల్ నందు పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు మట్టారాగమయి దయానంద్ విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. వెయ్యి రోజులు తల్లి తల్లి వద్ద పెరిగే పిల్లలు ఐదు సంవత్సరాల వరకు అంగనవాడిలోనే పెరుగుతారని అక్కడే పిల్లలకు భవిష్యత్తుకు పునాది ఏర్పడుతుందని తెలిపారు. పిల్లల పరివక్తత మానసిక ఉల్లాసం, పెంపొందించాలంటే అంగన్వాడి కేంద్రాలకు, ప్రీ ప్రైమరీ స్కూల్ లకు పంపించాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు, నవజాత శిశువులలో ఆహార నియమాలలో అపోహలను వదిలి డాక్టర్ సలహాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నీరజ, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండలం ఎమ్మార్వో , ఎంపీడీవో, ఎస్సై, హెల్త్ స్టాప్ , సూపర్వైజర్స్ నాగేశ్వరరావు, ఏ సి డి పి ఓ మేడం మెహరున్నీసా బేగం, రత్తమ్మ, పద్మ, సునీత, సూపర్వైజర్స్ రాజలక్ష్మి శ్రీ, మల్లేశ్వరి, అనురాధ, సుజాత, భవాని, వెంకటమ్మ, ఉష ,రోజా, రత్నకుమారి, అనిత, పోషణ అభియాన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ బాబు, బిసి శ్రీనివాస్, సమ్రీన్ విష్ణు, అజి బాబా, అంగన్వాడీ టీచర్స్ మరియు గర్భవతులు తల్లులు పెనుబల్లి మండలం రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్ల పరిశీలన

**కల్లూరు, అక్టోబర్ 07, ప్రభాతవార్త :**కల్లూరు మండల పరిధిలోని దరఖాస్తు చేసుకున్న చేయూత పింఛనుదారుల అర్హత కలిగిన వారి వివరాలు ఇంటింటికి వెళ్లి మంగళవారం పరిశీలించారు. మండలంలో నారాయణపురం, పేరువంచ ,ముగ్గు వెంకటాపురం, బత్తులపల్లి ,తదితర గ్రామాలలో జిల్లా సహాయ కార్య నిర్వహణ అధికారి పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీ ఓ ఏనుగు సురేష్ బాబు, కార్యదర్శి ఇంటింటికి వెళ్లి పరిశీలించారు .ఈ సందర్భంగా నిజమైన అర్హత కలిగిన చేయూత పింఛన్దారులను ప్రభుత్వ ఆదేశాలు మేరకు పరిశీలన చేసినట్లు అధికారులు తెలిపారు. చివరిసారి పరిశీలనలో దరఖాస్తు చేసుకున్న వారి యొక్క వివరాలు పరిశీలనలు పూర్తి చేసినట్లు డిప్యూటీ సీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు 10 శాతం లాభాల వాటా చెల్లించాలి

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:**

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 2025-26 వార్షిక లాభాల్లో 10 శాతం బోనస్ చెల్లించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. రాసుద్దిన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోడేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా సుమారు 32 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. కార్మికుల శ్రమతోనే సంస్థ లాభాల బాటలో పయనిస్తోందని, అందువల్ల వార్షిక లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు 10 శాతం బోనస్ చెల్లించాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు డి. ప్రసాద్, ఎస్‌సీసీడబ్ల్యూయూ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షుడు కొండపల్లి శ్రీనివాస్, నాయకులు టి.యు.ఎం. చారి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ఐటిడిఏ నిధులతో రూ.5లక్షల విలువైన వైద్య పరికరాలు

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

రెండు రాష్ట్రాల పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న అశ్వరావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఐటీడీఏ నిధులతో రూ.5 లక్షల రూపాయల విలువ గల వైద్య పరికరాలను అందించడం జరిగిందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీవో రాహుల్ పేర్కొన్నారు. బుధవారం రోగుల కోసం నూతనంగా రూ.12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇన్ పేషెంట్ వార్డును ప్రారంభించిన అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ రాధా రుక్మిణికి ఆస్పత్రికి ముఖ్యమైన పరికరాలైన డెంటల్ చైర్స్, మంచాలు, ఆక్సిజన్ సిలిండర్స్, పీతల్ డుప్లర్స్, తదితర సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అవసరమైన ఆధునిక వైద్య పరికరాలను సమకూర్చడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి, రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం నుంచి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.వైద్య పరికరాలను సద్వినియోగం చేసుకుని రోగులకు మెరుగైన సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, వైద్య సదుపాయాలను మెరుగుపరచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రికి అందించిన వైద్య పరికరాల ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని, మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజనులు ఎక్కువ శాతం ఆసుపత్రికి వచ్చే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు స్థానికంగా ఉండి గిరిజనులకు వైద్య సేవలు తప్పనిసరిగా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచఓ సైదులు మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఆర్ ఎం ఓ మోనిక, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ భూముల సర్వే

**దమ్మపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



నిరుపేదలైన గిరిజనులకు అన్ని సౌకర్యాలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికిను భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ బుధవారం దమ్మపేట మండలంలో ప్రభుత్వ భూముల సర్వేను చేపట్టారు. దమ్మపేట మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి గుర్తించిన భూములను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సూచన మేరకు ఐటిడిఏ పిఓ రాహుల్ పరిశీలించారు. గిరిజనులు అత్యధిక శాతం నివసిస్తున్న మండలాలలోని గ్రామాలలో ఉన్న నిరుపేద గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి అనువైన ప్రభుత్వ స్థలాలను తహశీల్దార్ మురళితో కలిసి పరిశీలించి గుర్తించారు. గ్రామాలకు దగ్గరగా ఉన్నాయా లేదా వాటికి రోడ్డు కనెక్టివిటీ ఉందా లేదా అదేవిధంగా ఎలక్ట్రిక్ లైన్స్ ఉన్నాయా లేవా అని సదుపాయాలు ఉన్నది లేనిది పరిశీలించారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సూచన మేరకు అశ్వారావుపేట నియోజకవర్గంలోని తహశీల్దార్ లతో ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం అశ్వారావుపేట తాసిల్దార్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గిరిజన ప్రజలు అత్యధికంగా నివసిస్తున్న నియోజకవర్గ తాసిల్దార్లతో వారి పరిధిలోని మండలాలలో గుర్తించినటువంటి ప్రభుత్వ స్థలాల గురించి మండలాల వారీగా వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలోని గిరిజనులు అత్యధిక శాతం నివసిస్తున్న మండలాలలోని గ్రామాలలో ఉన్న నిరుపేద గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి అనువైన ప్రభుత్వ స్థలాలను తాసిల్దార్ ల ద్వారా గుర్తించామని, అవి గ్రామాలకు దగ్గరగా ఉన్నాయా లేదా వాటికి రోడ్డు కనెక్టివిటీ ఉందా లేదా అదేవిధంగా ఎలక్ట్రిక్ లైన్స్ ఉన్నాయా లేవా అని సదుపాయాలు ఉన్నది లేనిది పరిశీలించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తాసిల్దార్ల వారి పరిధి మండలాలలో గుర్తించినటువంటి ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి, చండ్రుగొండ తహశీల్దార్లు కిషోర్, మురళి, స్వర్ణ, జగదీశ్వర్, ప్రసాద్, పీవిటిజి అధికారి గన్యా తదితరులు పాల్గొన్నారు.

## డిఎఫ్ఓకి వినతి పత్రం ఇచ్చిన మసీదు కమిటీ

**సత్తుపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త**



సత్తుపల్లిమున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ సమీప ఉన్నటువంటి కబ్రిస్తాన్ ప్రదేశాన్ని ముస్లిములు గత కొన్ని సంవత్సరాలు నుంచి ఉపయోగించుకుంటున్నారు. సత్తుపల్లి టు ఏం సూర్ వైపు వెళ్లే అర్బన్ పార్క్ రోడ్డు పక్కన ఉన్న కబ్రిస్తాన్ ప్రదేశాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ ల సూచన లు మేరకు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాష ఆధ్వర్యంలో సత్తుపల్లి వచ్చిన ఖమ్మం డి ఎఫ్ ఓ అనూజ్ అగర్వాల్ కు బుధవారం వినతిపత్రం ఇవ్వటం జరిగింది. పక్కన సత్తుపల్లి రేంజ్ అధికారి ఎల్లయ్య ఉన్నారు. వార్డు కౌన్సిలర్స్ గ్రాండ్ మోలాలి, బండారు శరత్, జగన్నాథం శ్రీను, మజీద్ కమిటీ సభ్యులు మద్దూరు, డాక్టర్ జిన్నీ ఎల్ఐసి జానీ పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

**పెనుబల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త**

వన్యప్రాణుల సంరక్షణ అందరూ బాధ్యతగా స్వీకరించాలని సెక్షన్ అధికారిని కవిత అన్నారు. తల్లాడ రేంజ్ అధికారిని ఉమా ఆదేశాల మేరకు ప్రాణుల సంరక్షణ వారోత్సవాలు భాగంగా బ్రహ్మలకుంట ఎక్కువ టూరిజం గేటు వద్ద గిరిజనులకు అవగాహన కల్పించి నడక పోటీలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సెక్షన్ అధికారిని కవిత మాట్లాడుతూ అడవి జంతువుల సంరక్షణ కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములై 100 బ్రాండలను కాపాడటంలో తమ వంతు కృషి చేయాలని సూచించారు అనంతరం బ్రహ్మలకుంట గిరిజనులకు నడక పోటీలు ఏర్పాటు చేయగా గెలుపొందిన ప్రథమ తృతీయ ద్వితీయ విజేతలకు సర్పంచ్ తులసి భీమ బహుమతులను అందజేశారు.. బీట్ ఆఫీసర్లు కేశవరావు లావణ్య సమత సిబ్బంది పాల్గొన్నారు

## దమ్మపేటలో దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక వాలంటీర్ల నియామకం

**దమ్మపేట రూరల్ అక్టోబర్ 7 ప్రభాతవార్త :**

పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ దమ్మపేట పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు సహాయం కోసం ప్రత్యేక వాలంటీర్లను నియమిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. ఉషారాణి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.స్పెషల్ బిఈడి పూర్తి చేసినవారు అర్హులు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 8వ తేదీ లోపు పాఠశాలలో తమ దరఖాస్తులను అందజేయాలి.అర్హత కలిగినవారు తమ దరఖాస్తును అవసరమైన ధృవపత్రాలతో పాటు పాఠశాల కార్యాలయంలో సమర్పించవలెను. ఎంపికైన వారికి తదుపరి సమాచారం తెలియజేయబడుతుందని ప్రకటనలో పేర్కొన్నారు.దరఖాస్తు ఫారం పాఠశాల కార్యాలయంలో అందుబాటులో ఉంది. మరిన్ని వివరాల కోసం పీఎం శ్రీ దమ్మపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సంప్రదించవలెను.

## పామాయిల్ తోటలను పరిశీలించిన ఉద్యాన అధికారులు

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ద్వారా బుధవారం రైతు పెరుమాల కృష్ణమూర్తి సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను పరిశీలించారు. ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా. మజ్జిగ శ్రీనివాస్, ఆయిల్ఫెడ్ సిబ్బంది సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. తోట పరిశీలనలో కొన్ని ఆయిల్ పామ్ మొక్కల మొవ్వ భాగం ఒక వైపుకు వాలిపోతున్న లక్షణాలను గుర్తించారు. ఈ సమస్యకు గల కారణాలను తెలుసుకునేందుకు తోటలో అమలు చేస్తున్న నీటి యాజమాన్య పద్ధతులు, డ్రిప్ వ్యవస్థ పనితీరు, మొక్కలకు నీరు అందిస్తున్న విధానం, గతంలో ఎరువులు వేసిన సమయం మరియు మోతాదు, చీడపీడల యాజమాన్య పద్ధతులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతును అడిగి తోట యాజమాన్యానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు.

# పేటలో ఈనెల 10,11,12 తేదీల్లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

### విజయవంతం చేయాలని

### ఎమ్మెల్యే జారె పిలుపు

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

ఈ నెల 10, 11, 12 తేదీలలో అశ్వారావుపేటలో నిర్వహించనున్న అండర్20 తెలంగాణ రాష్ట్ర స్థాయి 34 జిల్లాల బాలికల కబడ్డీ పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కోరారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో మూడు రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రాష్ట్ర కబడ్డీ పోటీల నేపథ్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని 34 జిల్లాల నుంచి బాలికల జట్లు ఈ పోటీల్లో పాల్గొననున్నాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు అశ్వారావుపేట నియోజకవర్గంలో నిర్వహించడం ఎంతో గర్వకారణమని పోటీలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా అశ్వారావుపేట నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని అన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించిన సమాచారం ప్రజలకు క్రీడాభిమానులకు విస్తృతంగా చేరేలా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా పోటీల వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని సూచించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో జరుగుతున్న ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ఘనంగా విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.7.85 కోట్ల నిధులు

## రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి భారీగా నిధులు

## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి 7.4 కోట్లు మంజూరి:ఏఈ శ్రీమన్య

**వైరా టౌన్ అక్టోబర్ 07 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసిందని మున్సిపల్ ఏఈ శ్రీమాన్య తెలిపారు. రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల ఏర్పాటుకు రూ.7.85 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే ఆయా పనులకు టెండర్ల ప్రక్రియ ప్రారంభం కానుందని ఆమె వెల్లడించారు. మున్సిపల్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ. మున్సిపాలిటీ పరిధిలో రహదారులు, డ్రైనేజీల నిర్మాణానికి మంజూరైన రూ.7.85 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను రెండు, మూడు రోజుల్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన అనంతరం పనులను దశలవారీగా ప్రారంభిస్తామని తెలిపారు.



**షాపింగ్ కాంప్లెక్స్ కు రూ.7.04 కోట్లు**

వైరా మున్సిపాలిటీ పరిధిలో రింగ్‌రోడ్డు వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కూడా రూ.7.04 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఏఈ శ్రీమాన్య తెలిపారు. త్వరలోనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. ఈ నిర్మాణం పూర్తయితే మున్సిపాలిటీకి ఆదాయ వనరులు పెరగడంతో పాటు వ్యాపారులకు కూడా సౌకర్యం కలగనుందని తెలిపారు.

**అమృత పథకంతో తాగునీటి సమస్యకు పరిష్కారం**

అదేవిధంగా వైరా మున్సిపాలిటీలో అమృత పథకం కింద రూ.26.87 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. ఈ నిధులతో తాగునీటి మౌలిక వసతుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నా యని చెప్పారు. ప్రస్తుతం నీటి ట్యాంకుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన పైప్‌లైన్ నిర్మాణ పనులు సుమారు 90 శాతం పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ ఏఈ శ్రీమాన్య వెల్లడించారు.




## భాగ్యనగర్ తండాలో తొలి రీఛార్జ్ బోర్ వెల్ పనులు పూర్తి

### పరిశీలించిన వి బిజీ రాంజీ పిడి

**కారేపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త**



భవిష్యత్ లో భూగర్భ జలలా కొరత ఏర్పడకుండా వర్షపు నీటిని భూగర్భం లోకి మళ్ళించే లక్ష్యం తో వీబీజీ రాం జి ద్వారా చేపట్టిన బోర్ వెల్ రీఛార్జ్ పనులు తొలి సారిగా మండల పరిధిలోని భాగ్యనగర్ తండా లో పూర్తయింది. ఈ పనులను పీడీ కొండపల్లి శ్రీరామ్, బుధవారం పరిశీలించి పనుల నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేస్తూ భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ ను అభినందించారు,.బోర్ వెల్ రీఛార్జ్ విధానం ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి భూగర్భజాలల్ని పెంపొందించడం తో పాటు రాబోయే రోజుల్లో నీటి ఏద్దడి నివారణకు ఈ కార్యాక్రమ పనులు ఎంతగానో ఉపయోగపడుతాయని పీడీ తెలిపారు,ఈ కార్యక్రమం లో ఏపీ డి లు చలపతి, శ్రీదేవి, ఎంపీడీఓ పద్మ, భాగ్యనగర్ తండ గ్రామం సర్పంచ్ బానోత్ హీరాలాల్, ఏపీవో కోటేశ్వరరావు, ఈసీ సుధీర్,పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ లు రాంబాబు, వసంత్, గ్రామస్తులు గుగులోత్ బాబు, పంచాయతీ సిబ్బంది రాందాస్,, హేంచంద్, నంద, లకన్, గణేష్, రమేష్, రాకేష్, రాదా తదితరులు పాల్గొన్నారు

## విబిజీ రాంజీ పనులను పరిశీలించిన పిడి శ్రీరామ్

## పనుల ప్రదేశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి పిడి శ్రీరామ్

**కారేపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త**



వి బి జి రాంజీ పనులు చేస్తున్న కూలీలు పనుల ప్రదేశాల్లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని పిడి శ్రీరామ్ అన్నారు.సింగరేణి మండలంసింగరేణి మండలం ,అప్పాయిగూడెంగ్రామ పంచాయతీ. లో జరుగుతున్న వి బి జి రామ్ జి పనులను పిడి శ్రీరామ్ బుధవారం పరిశీలించారు.గ్రామ పంచాయతీలో చేపడుతున్న సీసీటీ పనులను పిడి చూశారు.ఈ సందర్భంగా ఎంపీపీ ఎస్ అప్పాయిగూడెం పాఠశాలలో చేపడుతున్న కమ్యూనిటీ సోక్ పిట్ పనులను పరిశీలించి, పనుల పురోగతి, నాణ్యత పనుల నిర్వహణపై సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు.అలాగే పనుల్లో పాల్గొంటున్న వేజ్ సీకర్స్ కు పని ప్రదేశంలో తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలు, పనులను నాణ్యతతో నిర్వహించడం, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.వేజ్ సీకర్స్ ను ఉద్దేశించి ఎంపీడీవో పద్మ గారు మాట్లాడుతూ, పనులను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు మరియు ప్రమాణాలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పని ప్రదేశంలో భద్రతా జాగ్రత్తలు పాటించాలని, అధికారులు సిబ్బంది ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కమ్యూనిటీ సోప్ పిట్, డ్రైన్ ఎండ్ సోప్ పిట్ లను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సర్పంచ్ దండు ప్రవీణ్ గ్రామంలో కొనసాగుతున్న వి బి జి రామ్ జి పనుల పురోగతి, పనుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పిడి శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లి, వాటికి తగిన పరిష్కారాలు చూపించాలని కోరారు.అలాగే మేట్ కు సంబంధించిన మేట్ పేమెంట్‌ను సకాలంలో చెల్లించాలని, అర్హత కలిగి అవసరం ఉన్న కుటుంబాలకు కొత్త జాబ్ కార్డులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏ పి డి శ్రీదేవి ఏపీవో చలపతి రావు సర్పంచ్ దండు ప్రవీణ్ ఏపీవో కోటేశ్వర రావు ఈసీ సుధీర్ పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణి ప్రధాన అధ్యాపకురాలు సత్యవతి బి ఎఫ్ టి లు లు వసంత్, రాంబాబు, పార్వతి, మేట్ అజ్మీరా సురేష్,హ్యాండ్ పంపుల మెకానిక్ మోహన్ రావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయే రైతులకు మెరుగైన నష్టపరిహారం చెల్లిస్తాం

### భూసేకరణ సర్వేకు రైతులు సహకరించాలి

### సీతారామ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం

**కామేపల్లి, అక్టోబర్ 7ప్రభాతవార్త :**



సీతారామ ప్రాజెక్టు కాలువల కింద భూములు కోల్పోయే రైతులకు మెరుగైన నష్టపరిహారం చెల్లిస్తామని రైతులందరూ భూ సేకరణ సర్వేకు సహకరించాలని సీతారాం ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం విజ్ఞప్తి చేశారు.బుధవారం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కొండాయిగూడెం,కొమ్మినేపల్లి రెవెన్యూ గ్రామాల సీతారామ ప్రాజెక్ట్ కాలువల రైతుల భూసేకరణ అవగాహన సభలోఆయన పాల్గొని మాట్లాడుతూ 2 వేల కోట్లతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు ద్వారా 10 వేల ఎకరాల సాగు భూమికి గోదావరి జలాలు అందించడం జరుగుతుందని వెల్లడించారు.కొమ్మినేపల్లి, కొండాయిగూడెం రెవెన్యూ గ్రామాల పరిధిలో కాలువల నిర్మాణాలకు 100 ఎకరాలు భూమిని సేకరించనున్నట్లు వెల్లడించారు.రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం భూమి విలువకు అదనంగా మూడు రేట్లు రైతులకు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. భూమితో పాటు అందులో ఉండే ఆస్తులకు కూడా విలువ కట్టించి పరిహారం అందించడం జరుగుతుందని వివరించారు.రైతులు అందుబాటులో ఉండి ఫీల్డ్ లో సర్వేకు సహకరించాలని తమ తమ భూముల వివరాలు నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తహసిల్దార్ కెవి శ్రీనివాసరావు, సీతారామ ప్రాజెక్టు (ఇరిగేషన్) డిఈ మోతిలాల్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సర్పంచ్ డి.అనురాధ,ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున్ రావు, జిపిఓ కందయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.శంకర్, రెవిన్యూ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**కామేపల్లి,అక్టోబర్ 7 ప్రభాత వార్త :** తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు బాదావత్ శ్రీను పిలుపునిచ్చారు.కామేపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 10, 11 తేదీల్లో హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో జరిగే రాష్ట్ర మహాసభలకు గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్రంలో గిరిజనులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి రావాల్సిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గిరిజనుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని బాదావత్ శ్రీను కోరారు.



## తల్లాడ లో దొడ్డ వర్ధంతి వేడుకలు

**తల్లాడ అక్టోబర్ 7 ప్రభాతవార్త**

తల్లాడ లోని దొడ్డ కృష్ణయ్య భవన్లో బుధవారం దొడ్డ కృష్ణయ్య 33 వర్ధంతి వేడుకలు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా చిత్రపటానికి సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి ఆయన రామలింగేశ్వర రావు నివాళులర్పించారు ఈ సందర్భంగా దొడ్డ కృష్ణయ్య పార్టీ కోసం చేసిన సేవలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య వెంకట నరసయ్య చల్లా నాగేశ్వరావు సత్తెనపల్లి నరేష్ రాచ బంటి సైదులు తదితరులు పాల్గొన్నారు

## సీఈసీ రాజీనామా చేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి

### గుడిపూడి తిరుమల రావు

**కారేపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త**



దేశంలో ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని కారేపల్లి గ్రామంలో బుధవారం మాట్లాడుతూఎన్నికల ప్రక్రియపై ప్రతిపక్షాలు, ప్రజల నుంచి వ్యక్తమవుతున్న అనుమానాలు, ఆరోపణలకు ఎన్నికల సంఘం స్పష్టమైన ఆధారాలతో సమాధానం చెప్పాలని కోరారు. ఓటరు జాబితాల నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో పారదర్శకత ఉండాలని అన్నారు.ఎన్నికల సంఘం పనితీరుపై వస్తున్న ఆరోపణలకు సంతృప్తికరమైన వివరణ ఇవ్వలేని పరిస్థితి ఉంటే, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి" అనిడిమాండ్ చేశారు.అధికారంలో ఏ పార్టీ ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ప్రజల ఓటు హక్కును పరిరక్షి ంచి ఎన్నికల వ్యవస్థపై విశ్వాసాన్ని బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు టిఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కండి

**తల్లాడ అక్టోబర్ 7 :ప్రభాతవార్త**



త్వరలో జరిగే ఖమ్మం నల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికలకు గ్రాడ్యుయేట్స్ సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి చేశారు బుధవారం మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్ యం వీర మోహన్ రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటుచేసిన సన్నాహక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు నాయకులు ముందు గ్రాడ్యుయేట్స్ ఓట్లు నమోదుపై దృష్టి సారించాలని కోరారు. తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఉపసర్పంచ్ కర్ణాటక రెడ్డి పాల్గొన్నారు

# 61 మంది ఈపీ ఆపరేటర్ల ప్లే డే మస్టర్ భత్యం చెల్లించాలి

## జేవీఆర్ఓసీయాజమాన్యానికి జేపీసీ వినతి

**సత్తుపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త**

సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో 2026 ఫిబ్రవరి 1వ తేదీకి సంబంధించి నాలుగు మస్టర్లు లేకపోవడంతో, మూడు మస్టర్లలో పనిచేస్తున్న 61 మంది ఈపీ ఆపరేటర్లకు యాజమాన్యం ప్రత్యేక అనుమతితో ప్లే డే నిర్వహించింది. అయితే ప్లే డే నిర్వహించి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత కార్మికులకు ఆ రోజు ప్లే డే మస్టర్భత్యం చెల్లించకపోవడంపై కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల స్ట్రక్చర్ సమావేశాల్లో చర్చించడం జరిగిందని, అలాగే డైరెక్టర్లకు సైతంవినతిపత్రాలు అందజేసినప్పటికీ ఇప్పటివరకు ప్లే డే మస్టర్ భత్యం చెల్లించకపోవడంపై గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం



చేశారు. ఈ నేపథ్యంలో సత్తుపల్లి జేవీఆర్ ఓసీ కార్మికులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ (జేపీసీ)గా ఏర్పడి యాజమాన్యానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, యాజమాన్యం ప్రత్యేక అనుమతితో ప్లేడేవిధులునిర్వహించేందుకు అనుమతించిన 61 మంది ఈపీ ఆపరేటర్లకు సంబంధించిన ప్లే డే మస్టర్‌ను వెంటనే నమోదు చేసి, పెండింగ్‌లో ఉన్న మస్టర్ భత్యాన్ని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎనిమిది నెలలుగా ప్లే డే మస్టర్ భత్యం చెల్లించకపోవడం వల్ల సంబంధిత కార్మికులకు ఆర్థిక నష్టం జరుగుతోందని, యాజమాన్యం ఈ సమస్యను ఇకపై ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మికుల హక్కుగా రావాల్సి న భత్యాన్ని వెంటనే చెల్లించి సమస్యకు ముగింపు పలకాలని జేపీసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘ నాయకులు ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, టీబీజీకేయస్ నాయకులు రఘువీర్, హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ప్రాతినిధ్య సంఘ ఫిట్ సెక్రటరీ సీతారామరాజు, మురళీకృష్ణ, సుధాకర్, అస్గర్ ఖాన్, నరేందర్, పీవీ రాజు, సందీప్, ఇక్బాల్ తదితర వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# మర్లపాడులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

**వేంసూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త.**

రానున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే క్రమంలో వేంసూరు మండలం మర్లపాడులో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి వేంసూరు మండలానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని పార్టీ శ్రేణులకు ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ఇప్పటి నుంచే గ్రామస్థాయి నుంచి పటిష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లను గుర్తించి వారి ఓటు నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారు, సాఫ్ట్‌వేర్



ఉద్యోగులు, వైద్యులు, ఇతర గ్రాడ్యుయేట్ ఓటర్లను గుర్తించి వారిని నేరుగా కలిసి ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రాధాన్యతను వివరించాలని అన్నారు. గ్రామాలు, మండలంలోని ప్రతి ప్రాంతంలో అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించి, ఎవరి ఓటు నమోదు కాలేదో గుర్తించి వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. దసరా సెలవుల నేపథ్యంలో హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం నివసిస్తున్న పలువురు గ్రాడ్యుయేట్లు స్వగ్రామాలకు వచ్చే అవకాశం ఉందని, ఈ సమయంలో వారిని సంప్రదించి ఓటు నమోదు చేయించేలా పార్టీ శ్రేణులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సండ్ర వెంకట వీరయ్య సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై సండ్ర వెంకట వీరయ్య విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా యువతకు ఇచ్చిన హామీలు, యూత్ డిక్లరేషన్ అమలులో ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని పేర్కొన్నారు. ప్రజల్లో ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. వేంసూరు మండలంలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉందని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి ఘన విజయం సాధించడం సాధ్యమవుతుందని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్లను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల వరకు నిరంతరం ప్రజల్లో ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు ను జయప్రదం చేయండి

## రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, గోకినేపల్లి

**సత్తుపల్లి అక్టోబర్ 7 ప్రభాత వార్త**

ఈనెల 11,12,13 తేదీల్లో సత్తుపల్లి మాధురి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న సీపీఐ ( ఎం.ఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులనువిజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వరరావు కార్యకర్తలకుపిలుపునిచ్చారు. స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మార్క్సిస్టు సైద్ధాంతిక, రాజకీయ కృషిలో భాగంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ విజ్ఞానం కోసం జరిగే ఈ క్లాసులు రాష్ట్ర నలుమూలల నుంచి 200 మంది హాజరవుతారని తెలిపారు. 11వ తేదీన మార్క్సిస్టు తత్వశాస్త్రం, సాయంత్రం



కులం అంబేద్కరిజం, 12వ తేదీన ఉదయం సరుకు శ్రమ పెట్టుబడి, సాయంకాలం విప్లవ పార్టీ కార్యక్రమం , 13వ తేదీన ఉదయం జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు, సాయంత్రం నిర్మాణం పని విధానం అనే అంశాలపై క్లాసులు ఉంటాయయన్నారు. ఈ క్లాసులకు పోటు రంగారావు, ఎం.కృష్ణ ఎస్.ఎల్.పద్మ, ఎం. హన్మేష్, కె.సూర్యం, కె.రమ లు తరగతులు బోధిస్తారని వారు తెలిపారు. ప్రస్తుత పెట్టుబడిదారి సమాజంలో తీవ్ర అసమానతలు, వైరుధ్యాలుపెరుగుతున్నాయని, సామ్రాజ్యవాదం ప్రపంచ వనరులను, దోచుకోవడానికి యుద్ధాలు సాగిస్తూ వారణవశో వాలనం సృష్టిస్తుందని, పెట్టుబడిదారీ సమాజం దోపిడీకి అసమానతలకు నిరుద్యోగానికి దారిద్ర రేఖకు నిలయంగా మారిందన్నారు. అందుకే పెట్టుబడిదారి సమాజం ప్రజలకు మానవ ప్రజాస్వామిక విలువలకు మూలం. దీనికి విప్లవ పోరాటం దారి మార్చి సోషలిస్టు సమాజం నిర్మించుకోవడం సీపీఐ ( ఎం.ఎల్) మాస్ లైన్ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనకు కార్యకర్తల్లో నిర్మాణ చైతన్యం పెంచడానికి ఈ విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. జిల్లా కార్యదర్శి సీ.వై. పుల్లయ్య, నాయకులు గోకినేపల్లి లలిత, గంట శ్రీనివాసరావు, బీరెల్లి లాజర్, అమర్లపూడి శరత్, ఒగ్గు నాగిరెడ్డి, తాటి రాజు, కోర్స వెంకటేష్, కె.పుల్లారావు, జె మాల్యాద్రి, మంగయ్య, దేవి, అలివేలు, వెంకట నరసమ్మ, పాల్గొన్నారు.




# అయ్యగారి పేట అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస ఉత్సవాలు

## హాజరైన సిడిపిఓ సత్యవతి

**సత్తుపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త**





రాష్ట్రస్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలు మేరకు ఖమ్మం మహిళా అభివృద్ధి అధికారిని ప్రమీల పర్యవేక్షణలో సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అయ్యగారి పేట సర్కిల్ లోని అయ్యగారి పేట 2 అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ మాస ఉత్స వాలు ప్రాజెక్టు అధికారిని భవిరిశెట్టి సత్యవతి, సర్కిల్ సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు తల్లులకు పిల్లలకు ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకుఅందిస్తున్నటువంటి బలవర్ధకమైన పోషకాహార పదార్థాలను ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి వినియోగించుకోవాలని వారుతల్లులకుసూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాహాలు ఉన్నటువంటి ఆహార పదార్థాలను తయారుచేసి తల్లులకు సిడిపిఓ సత్యవతి వివరించారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ఆరోగ్య విషయాలు పట్ల తీసుకోవలసిన తగు జాగ్రత్తలను, సూచనలు సలహాలను తల్లులకు వివరించడం జరిగింది. అనంతరం కేంద్రంలో శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రవీందర్ రెడ్డి, సూపర్వైజర్ మహాలక్ష్మి, గర్భిణీలు తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ 12 వేలు ఇవ్వాలి

## సిపిఐ దండు

**సత్తుపల్లి అక్టోబర్7 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగాఆటోకార్మికులందరికీ సంవత్సరానికి 12000 రూపాయలు ఇచ్చి ఆటో కార్మికులు నాదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుదండుఆదినారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మెట్ట ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయనపాల్గొనిమాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం తర్వాత ఆటో కార్మికులు కనీస అవసరాలు తీరక అనేక ఇబ్బందులుపడుతున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రకటించిన 12000 రూపాయలు వెంటనే ఇవ్వాలని అదేవిధంగా ఉచిత ఇన్సూరెన్స్కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు ఎస్కె సా కత్ శ్రీను యాకూబ్ మురళి కృష్ణ కేశవరావు రాంబాబు సత్యనారాయణ వెంకట్ నారాయణ రవి కిరణ్ ప్రసాద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో విద్యారంగ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది

## టి.పి.టి.ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు ధ్వజం

**నేలకొండపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో విద్యారంగా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని టి.పి.టి.ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. బుధవారం నేలకొండపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణ నందు మండల టి.పి.టి.ఎఫ్. కమిటీ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశంలో టి.పి.టి.ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యారంగం మొత్తం కార్పోరేటికరణ అయ్యిందని ఆరోపించారు.కార్పోరేట్ శక్తుల చేతులలో విద్యారంగం బందీగా మిగిలిందని ఆయన విమర్శించారు.పేద పిల్లలకు అందించవలసిన ఉచిత, నాణ్యమైన విద్య అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా రంగానికి 20 శాతం నిధులు కేటాయించి నాణ్యమైన




విద్యను అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు పి.నాగిరెడ్డి,టి.పి.టి.ఎఫ్. జిల్లా అధ్యక్షులు జి.మల్లయ్య మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అంతా గందరగోళ పరిస్థితుల్లో ఉన్నదని ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖని నిర్వహిస్తున్నప్పటికీ ఒక స్పష్టమైనటువంటి విధి,విధానాలు లేకుండా విద్యారంగాన్ని నడపడం చాలా శోచనీయమని వారు చెప్పారు.ఆరో తరగతి, తొమ్మిదో తరగతి పరీక్ష పేపర్లను బాహ్య మూల్యాంకనం మండల కేంద్రంలో చేయాలని అనడం సరి అయింది కాదని వారు చెప్పారు. దానికి తోడు ప్రతి పేపర్ కు మూడు రూపాయలు ఇస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని వారు అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం, నేలకొండపల్లి మండల టి.పి.టి.ఎఫ్. నూతన కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ఈ కమిటీ అధ్యక్షులుగా టి.గోవిందరావు, మండల ప్రధాన కార్యదర్శిగా బి. రామారావు, ఉపాధ్యక్షులుగా రవి, అనిల్, చీనా, కార్యదర్శులుగా గణేష్ ,లెనిన్, నాగరాజు, జిల్లా కౌన్సిలర్ గా చావా జ్యోతి, శంకర్ ,వెంకన్నలు ఎన్నికైనారు. సభ్యులు కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, గోవింద రెడ్డి, శ్రీనివాసరావు, రాంబాబు రామారావు, భాగ్యలక్ష్మి ్ర, జ్యోతిర్మయి, వాణిశ్రీ, శంకర్, నాగుల్ మీరా, సరిత తదితరులు పాల్గొన్నారు.




# అవసరాలకు అనుగుణంగా సమతుల్యంగా ఎరువులు వాడాలి

## వ్యవసాయ శాఖ కూసుమంచి సహాయ సంచాలకులు రాజేష్ వెల్లడి

**నేలకొండపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



అవసరాలకు అనుగుణంగా సమతుల్యంగా ఎరువులను వాడాలని వ్యవసాయ శాఖ కూసుమంచి సహాయ సంచాలకులు రాజేష్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు ఇండియన్ పోటాష్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో పీఎం కిసాన్ శంగోష్టి సమతుల్య ఎరువుల వినియోగం పై రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ రాజేష్ మాట్లాడుతూరైతులు ఎరువులను సరైన మోతాదులో సరైన సమయంలో సరైన పద్ధతులలో వినియోగించటం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుని పంట దిగుబడిని మెరుగు పరుచుకోవచ్చునని తెలిపారు. వేపపూత, యూరియా, నానో ఎరువులు, పీడీఎం. సేంద్రియ ఎరువులను పంట అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఐపీఎల్ స్టేట్ హెడ్ సాగర్ ప్రకాష్ బోట్, మార్కెటింగ్ మేనేజర్ మురళీధరన్, ఖమ్మం సేల్స్ మేనేజర్ శైలేంద్ర, నితిన్ రావు, ఏఈవో దాత్రి, రాయగూడెం, రాజారాంపేట గ్రామాల సర్పంచ్ లు బోయిన వేణు, రాయపూడి రామారావు, కొత్త కొత్తూరు గ్రామ ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, రైతు ప్రతినిధులు బచ్చలకూరి నాగరాజు, ఇరగదిండ్ల నాగరాజు, మన్నె కృష్ణారావు, మంకెన వెంకటేశ్వరరావు, చింతనిప్పు సైదులు, కడియాల నరేష్, కోసూరి రాజాబాబు, వెన్నబోయిన కమలాకర్, కాళంగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలువెంటనే చెల్లించాలి

## బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు గోపె వినయ్ కుమార్

**కూసుమంచి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త) :**

బీసీ,ఎస్సీ,ఎస్టీ పేద విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు గోపె వినయ్ కుమార్ అన్నారు.హైదరాబాద్ నగరంలోని ఇందిరా పార్క్ వద్ద బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విద్యార్థుల ఫీజు రీయింబర్స్ బకాయిల ధర్నాలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన దాదాపు రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉందని, ఫీజులు




చెల్లించలేని దుస్థితి కారణంగా విద్యార్థులు కళాశాలల్లో తమ చదువులను కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.బకాయిలు ఆలస్యం కావడం వల్ల విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం కలిగి మధ్యలోనే ఆగిపోయి,కొందరు విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతటి దుర్భర పరిస్థితిని బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాల్లోని పేద విద్యార్థులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఈ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. బిసి సంఘం జాతీయ నాయకులు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య,మాజీ మంత్రి వి.శ్రీనివాస గౌడ్ హాజరై సంఘీభావం తెలిపారు.

# వరి లో ఎండాకు తెగులు అరికట్టాలి

## మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి

**కూసుమంచి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త ) :**

వరి సాగు లో ఎండకు తెగులు నివారణ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారిణి రైతులకు సూచించారు. బుధవారం కూసుమంచి మండలంలోని కొత్తూరు గ్రామంలో వరి పొలాలను రైతులతో కలిసి ఆమె పరిశీలించారు. పంటను పరిశీలించిన అనంతరం వరి పంటలో బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు, కంకి నల్లి ఎక్కువగా వ్యాపిస్తున్నట్లు తెలిపారు.రైతులు ఈ చీడ పీడల నివారణకు తగిన చర్యలు పాటించాలని సూచించారు. బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు నివారణకు, స్ట్రెప్టోసైక్లిన్ 30 గ్రాములు, కాపర్ ఆక్సీ క్లోరైడ్ 200 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు.ఈ తెగులు కనిపించిన పొలాల్లో అధికంగా యూరియా వేయకుండా, పొలంలో నీటిని నిల్వ ఉంచకుండా తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. వరిలో ప్రస్తుత పరిస్థితుల్లో కంకి నల్లి అధికంగా ఉందని దీని నివారణకు స్పైరోమెసిఫెన్ 22.9శాతం ఎస్ సి 200 మి.లీ మందును 200 లీటర్ల నీళ్లలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలకంఠం, వ్యవసాయ విస్తరణ అధికారి రఘు, రైతులు పాల్గొన్నారు.



# ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలి

## చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

## వార్డు కౌన్సిలర్ సత్యవతి, సీడీపీఓ కమల ప్రియ

## అంగన్వాడీలో పోషణ కార్యక్రమం

**ప్రభాత వార్త ఖమ్మం రూరల్**

ఖమ్మం రూరల్ ప్రాజెక్టులోనే ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో నాయుడు పేట 3వ వార్డు అంగన్వాడి కేంద్రం 1,2, 3లలో బుధవారం పోషణ మహా కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ సత్యవతి ,సీడీపీఓ కమల ప్రియ పాలన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.గర్భిణీలకు బాలింతలకు ,చిన్న పిల్లలకు ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని ,ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు ,గుడ్లు పప్పు దినుసులు , ఆకుకూరలు,పాలు, పాల



పదార్దాలు,గర్భిణీలకు బాలింతలకు 6 సంవత్సరాల లోపు పి ల్లలకి ప్రతి రోజు ఆహారంలోగుడ్డు పాలు పప్పులు కూరగాయలు ఆకుకూరలు చిరుదాన్యాలుపెట్టాలని తెలియపరచడం జరిగిందికూరగాయలు, ఆకుకూరలు కడిగిన తరవాతనే కోసి వండుకోవాలనిఅన్నం వండేటప్పుడు గంజి వార్చ కూడదు అనితెల్ల బియ్యం . పంచదార ఉప్పు, మొదలగునవి తక్కువగా వాడాలని1000 రోజుల ప్రాముఖ్యత మరియుఅంగన్వాడి కేంద్రంలో ఇచ్చే బాలామృతంలో పోషక పదార్దాలు ఉంటది కాబట్టి 73 సంవత్సరాలపిల్లలకి బాలామృతం తినిపించాలని తెలియపరచినారుగర్భిణీలు బాలింతలు ఆరు సంవత్సరాలపిల్లలకి ప్రతిరోజు రకరకాల ఆహార పదార్థాలు పెడుతూ వారి వయస్సుకు తగ్గట్టు ఎత్తు బరువు పెరిగేటట్టు చూసుకోగలరుపిల్లలకు ఫోన్లు ఇవ్వడం వలన పిల్లల యొక్క నరాలు వీక్ అవుతాయి. ఇతర పిల్లలతో కలసి ఆడుకోడానికి ఆసక్తి చూపరు కాబట్టి పిల్లలకి ఫోన్లు ఇవ్వవద్దు అని తెలియపరచారుజంక్ పుడ్స్ పిల్లలకు పెట్టవద్దనిఅంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మీ ్ర భోజనం ప్రతి ఒక్క గర్భిణీ బాలింత తీసుకోవాలని తెలియపరిచినారుపోషణ మాసం ప్రతిజ్ఞ చేయించనైనదిఈ కార్యక్రమానికి సూపర్వైజర్ మాలతి కుమారి ,మానవ హక్కుల క జిల్లా అధ్యక్షురాలు తోటకూరి అంజమ్మ , అంగన్వాడీ టీచర్లు శివిజయ లక్ష్మి ్ర, శి.సరోజిని, శి. సరితా బాయి . ఆయా శైలఆశా కార్యకర్తలు , సుజాత పుల్లమ్మ హెచ్ఎం సుదా రాణి,ఆర్పి వెంకటలక్ష్మి ్ర, స్వరూగర్భిణీలు బాలింతలు ఇతర తల్లులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లతో వెలుగుమట్ల పేదల

# సొంతింటి కల సాకారం

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి**

**నవంబర్ నెలాఖరులోగా పూర్తిస్థాయిలో ఇండ్ల నిర్మాణాలు**

**మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి**

**లబ్ధిదారులకు సకాలంలో నిర్మాణం బిల్లుల చెల్లింపు**

**వెలుగుమట్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 07: (ప్రభాతవార్త)

పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను తనిఖీ చేసి, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, నిర్మాణ దశలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి వెలుగుమట్లలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. గోడల నిర్మాణం, స్లాబ్ పనులు, పైకప్పు పనులు, తుదిదశ నిర్మాణ పనుల పురోగతిని ఒక్కొక్క ఇంటి వారీగా పరిశీలించారు. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ, నిర్మాణాలను వేగంగా పూర్తి చేసేలా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ నెలాఖరు నాటికి ఇళ్ల నిర్మాణాలతో పాటు అంతర్గత రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల పనులను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు నిర్మాణ సమయంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా, నిర్మాణం పూర్తయిన దశల ఆధారంగా ప్రతి సోమవారం బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇల్లు పూర్తయిన అనంతరం మొత్తం రూ.5 లక్షల వరకు ప్రభుత్వ ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వివరించారు. ఇప్పటికే అర్హత పొందిన లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం, బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నిర్మాణాలను పూర్తి చేసి, లబ్ధిదారులు తమ సొంతింటిలో గృహప్రవేశం చేసేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో కూడిన శాశ్వత గృహాలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రామకోటి పుస్తకాలకు గోదావరి ఒడి

**భక్తులు సమర్పించిన పుస్తకాల నిమజ్జనానికి దేవస్థానం ఏర్పాట్లు**

భద్రాచలం కల్చరల్, అక్టోబర్ 7(ప్రభాతవార్త):



భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానానికి భక్తులు సమర్పించిన శ్రీరామకోటి పుస్తకాలను పవిత్ర గోదావరిలో నిమజ్జనం చేయాలని దేవస్థానం నిర్ణయించింది. ఆలయ ప్రాంగణంలో భక్తులు సమర్పించిన రామకోటి పుస్తకాలను భద్రపరిచేందుకు ప్రస్తుతం జరుగుతున్న ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనుల కారణంగా తగినంత స్థలం అందుబాటులో లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. పవిత్ర గోదావరిలో నిమజ్జనంప్రతి బుధవారం రామకోటి పుస్తకాలకు ఆధ్యాత్మిక వీడ్కోలుఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం 4 గంటలకు శ్రీరామకోటి పుస్తకాలను గోదావరి నదిలో నిమజ్జనం చేయనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. దామోదరరావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శ్రీరామ నామస్మరణతో భక్తులు రాసి సమర్పించిన రామకోటి పుస్తకాలకు పవిత్ర గోదావరి తీరంలో ఆధ్యాత్మికంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నారు.

## మహిళల భద్రతకు పటిష్ట వ్యవస్థ ఐసీసీ, పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 7 ప్రభాతవార్త



విధి నిర్వహణలో మహిళా పోలీసు సిబ్బందికి ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా తెలియజేసేందుకు ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ (ఐసీసీ) అందుబాటులో ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో బుధవారం మహిళా పోలీసు సిబ్బందికి ఐసీసీ, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోష్–2013)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల గౌరవం, భద్రత, హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖలో అనుకూల వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అన్నారు. సమస్యలు ఎదురైతే ఐసీసీతో పాటు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా మహిళా సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని, నాట్‌గ్రిడ్, గాండీవ, సహయోగ్ తదితర వెబ్ అప్లికేషన్లను విధుల్లో సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యా నాయక్, ఐసీసీ అధికారులు సీఐ శ్రీలక్ష్మి ్మ, సీఐ రాము, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ ఇ. శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఇన్‌చార్జ్ ఎస్ఐ శ్రీనివాస్, షీటీమ్ ఎస్ఐ రమాదేవి, మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణే ప్రథమ కర్తవ్యం

**చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు..**

**ప్రజలకు అందుబాటులో ఉంటా : సీఐ జితేందర్**

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:



కొత్తగూడెం వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సముద్రాల జితేందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు వన్‌టౌన్ సీఐగా పనిచేసిన ముప్పారపు కరుణాకర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో జితేందర్‌ను నియమించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం సీఐ జితేందర్ మాట్లాడుతూ వన్‌టౌన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఉపేక్షించబోమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, తమ సమస్యలను నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నూతన సీఐ జితేందర్‌కు ఎస్సైలు, పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## గోదావరి పుష్కర పనులు వేగవంతం చేయాలి

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు**

**కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి ఘాట్ల వద్ద చేపట్టిన పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీలో ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. పుష్కరాల పనుల పర్యవేక్షణకు భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ్‌ను నోడల్ అధికారిగా నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, వారానికొకసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెం, పర్ణశాల, మోతేపట్టి నగర్ తదితర ప్రాంతాల్లోని ఘాట్ల వద్ద పార్కింగ్, అప్రోచ్ రోడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు, స్నానాల గదులు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు వంటి మౌలిక వసతులు ముందుగానే కల్పించాలని సూచించారు. 2015 పుష్కరాల వివరాలతో ప్రత్యేక బుక్‌లెట్ రూపొందించాలని ఆదేశించారు. ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలన్నారు. పార్కింగ్, హోల్డింగ్ ఏరియాలు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలను ముందుగానే గుర్తించి సిద్ధం చేయాలని సూచించారు. ప్రధాన రహదారుల మరమ్మతులు పూర్తి చేసి, ట్రాఫిక్ సైన్‌బోర్డులు, ఎల్ఈడీ డిస్‌ప్లేలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ్, డీఆర్‌ఓ పద్మావతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు గుర్తుగా వికసిత్ భారత్ సంకల్ప సభ

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 25 ఏళ్లుగా నరేంద్ర మోదీ దేశ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ అంతర్జాతీయ స్థాయిలో తన ప్రాధాన్యతను పెంచుకుందని, దేశ పాస్‌పోర్ట్ విలువ కూడా పెరిగిందని సైదిరెడ్డి అన్నారు. మోదీ సేవలు మరింత కొనసాగేందుకు భగవంతుడు ఆయనకు శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి విజయ్‌చందర్‌రెడ్డి, జీవీకే మనోహర్, రంగా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు భోగి కృష్ణ, జాటోత్ వెంకన్న నాయక్, బిక్షపతి, జజ్జూరి మోహన్‌కృష్ణతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**నరసాపురంలో సామూహిక సీమంతాలు అక్షరాభ్యాసాలు**

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 7)




గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని దుమ్ముగూడెం ఐ సి డి ఎస్ సి డి పి ఓ విజయ్ కుమారి అన్నారు బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ దుమ్ముగూడెం పరిధిలో నర్సాపురం సెక్టార్ లోని నర్సాపురం 1 , 2 అంగన్వాడీ కేంద్రాలలో సెక్టార్ లెవెల్ సంయుక్త శ్రీమంతాలు అక్షరాభ్యాసలు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ విజయ కుమారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి తల్లీబిడ్డల ఆరోగ్యానికి ఎంతో కీలకమైన మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆ తర్వాత రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సహన సుల్తాన సుశీల అంగన్వాడీ టీచర్లు చిన్నారి నర్సమ్మ రమణ పుష్ప టీచర్స్ గర్భిణీలు బాలింతలు తల్లులు లబ్ధిదారులు పాల్గొన్నారు

## పర్ణశాలలో పుష్కర పనులకు టెండర్లు పిలిచిన మిషన్ భగీరథ శాఖ

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 7)

మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల వద్ద పుష్కర ఘాట్ల సమీపంలో వివిధ పనులు చేపట్టేందుకు మిషన్ భగీరథ శాఖ టెండర్లను పిలిచింది వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల కొరకు పర్ణశాలలో పుష్కర ఘాట్ల సమీపంలో శాశ్వత టాయిలెట్లు టాయిలెట్ బ్లాక్ పంపుసెట్లు పైపులైన్స్ బోర్వెల్ ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణం ద్వారా శాశ్వత నీటి సరఫరా పారిశుద్ధ్య సదుపాయాల కొరకు ఈ టెండర్లను పిలిచింది సుమారు 87 లక్షల రూపాయల పనులను చేపట్టనున్నారు దీంతో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ ఈ టెండర్లను పిలిచారు

# వివో భవన నిర్మాణానికి శంకుస్థాపన

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 7)

దుమ్ముగూడెం మండల పరిధిలోని అంజుబాక గ్రామపంచాయతీ జెడ్ వీరభద్రపురం గ్రామంలో వివో భవన నిర్మాణానికి గ్రామపంచాయతీ సర్పంచ్ కొమరం శాంతమ్మ బుధవారం శంకుస్థాపన చేశారు మహిళా సంఘాల కార్యకలాపాలకు శాశ్వత వేదిక కల్పించడంతో పాటు మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి వివిధ ప్రభుత్వ పథకాలు సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన పొందడానికి ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె అన్నారు స్థల దాత కుటుంబాన్ని సర్పంచ్ అభినందించారుమహిళా సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయని మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె అన్నారు మహిళా సంఘాల సమావేశాలు



శిక్షణ కార్యక్రమాలు పొదుపు రుణ కార్యకలాపాలను సక్రమంగా నిర్వహించుకోవడానికి వివో బిల్డింగ్ ఎంతో దోహదపడుతుందని సర్పంచ్ తెలిపారుగ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని సర్పంచ్ అన్నారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా మహిళా సంఘాల సహకారంతో కృషి చేస్తామని తెలిపారు గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు మహిళల ఆర్థిక సాధికారతకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారుఈ సందర్భంగా గ్రామ మహిళలు మాట్లాడుతూ తమ కోసం ప్రత్యేకంగా వివో బిల్డింగ్ నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఇప్పటివరకు సమావేశాలు సంఘ కార్యకలాపాలను నిర్వహించేందుకు ఎదురైన ఇబ్బందులు తగ్గనున్నాయని తెలిపారు భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ కొమరం శాంతమ్మకు మహిళా సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొమరం పెంటయ్య నూప గణేష్ నూప కోటేశ్వరరావు వార్డు సభ్యులు వినోద్ చంటి సుధారాణి వివో ఏ .కొమరం వెంకటేశ్వరరావు గ్రామస్తులు కొమరం రాధ నూపా సరోజినీ పర్సిక లక్ష్మీ వెంకటమ్మ పాల్గొన్నారు

## గోవును రక్షించిన రెవెన్యూ అధికారులు

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 7)



దుమ్ముగూడెం మండల పరిధిలోని రేగుబల్లి గ్రామ సమీపంలో గోమాంసం విక్రయించేందుకు సిద్ధంగా ఒక గోవును ఉంచారనే సమాచారం మేరకు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది బుధవారం సకాలంలో దాడి చేసి ఒక గోవును రక్షించారు గోమాంసం అక్రమంగా విక్రయించేందుకు సిద్ధం చేసిన గోవును వారు రక్షించారు రెవెన్యూ అధికారులను చూసి గోమాంస విక్రయదారులు పారిపోయారు సమాచారం ఇవ్వగానే స్పందించి సకాలంలో సంఘటన స్థలానికి వచ్చిన రెవెన్యూ సిబ్బందిని చిన్నఅరుణాల క్షేత్ర వ్యవస్థాపకుడు శివ నాగస్వామి అభినందించారు గో హత్యలు జరగకుండా చూడాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## కేసులు పెట్టినా సరే, పీర్ల చావిడి వద్ద కట్టనీయం

నేలకొండపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

కేసులు పెట్టినా సరే పైనంపల్లి లో పీర్ల చావిడి వద్ద పంచాయతీ భవనం ను నిర్మించేందుకు అంగీకరించమని తెలంగాణ నూరుబాషా, దూదేకుల, ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం నాయకులు షేక్. సయ్యద్ బాషా పేర్కొన్నారు. పైనంపల్లి పీర్ల చావిడి పై జరుగుతున పంచాయతీ పై బుధవారం నేలకొండపల్లి ఎస్సై, తహశీల్దార్ లను కలిసి సమస్య ను వివరించారు. తమ న్యాయమైన సమస్య ను పరిష్కరించుకునేందుకు కొంత సమయం కావాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా సయ్యద్ బాషా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 150 ఏళ్ల చరిత్ర కలిగిన పీర్ల చావిడి వద్ద పంచాయతీ భవనం నిర్మాణం చేయటం సబబు కాదన్నారు. పీర్ల చావిడి ఏ ఒక్క కులానికో మతానికో కాదని అన్ని వర్గాల ప్రజలు తిలకించే జాతర అన్నారు. మతసామరస్యతకు ప్రతీక పీర్ల పండుగ అన్నారు. గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటికీ అక్కడే నిర్మించాలని అధికారులు, సర్పంచ్ పట్టుబట్టటం బాధగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి పీర్ల చావిడి పంచాయతీ దృష్టి ని తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. అధికారులు, సర్పంచ్ లు సహకరించి ప్రత్యామ్నాయం స్థలం చూసి నిర్మించుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రతినిధులు లాల్, రహీంపాషా, సాహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మక్కపేట అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషణ మహోత్సవం

**గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారంపై అవగాహన**

తిరుమలాయపాలెం ప్రభాత వార్త అక్టోబర్ 07.



మండలంలోని తిమ్మక్కపేట అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ రేపాకుల సుభద్ర ఉపసర్పంచ్ దుబ్బాకుల పిచ్చయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుభద్ర మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, పిల్లల ఎదుగుదల తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు.చిన్నారులకు వయస్సుకు తగిన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పాలు, గుడ్లు, పండ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్, గ్రామ పెద్దలు రేపకుల శివలింగం, అంగన్వాడి టీచర్ పద్మ , ఆయా సావిత్రి, ఆశ వర్కర్ వెంకటమ్మ, తల్లులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ కి వాటర్ డిస్పెన్సర్ వితరణ

కూసుమంచి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త ) :



కూసుమంచి మండలంలోని జక్కేపల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ కి నలబోలు వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన మాతృమూర్తి సూరమ్మ బుధవారం వాటర్ డిస్పెన్సర్ ను వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా వాటర్ డిస్పెన్సర్ ను సర్పంచ్ నలబోలు చంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బ్రాంచ్ పోస్ట్ మాస్టర్,గ్రామస్తులు,పోస్ట్ ఖాతాదారులు చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను అభినందించి, ధన్యవాదాలు తెలియజేశారు. బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కుర్రి సోమేష్,సిబ్బంది,గ్రామప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్‌ను
# ఘనంగా సత్కరించిన డాక్టర్ భట్టు నాగేశ్వరరావు

కామేపల్లి, అక్టోబర్ 7 ప్రభాత వార్త : బీజేపీ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నూకల మధుకర్ కి బీజేపీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు, భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ హైదరాబాద్ అడ్వైజరీ కమిటీ సభ్యులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు బుధవారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘన స్వాగతం పలికారు. బర్కత్పురాలోని బీజేపీ సిటీ ఆఫీస్‌లో మధుకర్‌ను శాలువాతో సత్కరించి, స్వీట్ అందజేశారు.కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు గంగాపురం కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచంద్రరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గౌతమ్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు సారంగపాణి తదితర నాయకులు, పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో కొనసాగుతున్న అభివృద్ధి, ప్రజాసేవా కార్యక్రమాల స్ఫూర్తితో తెలంగాణలో బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షి ంచారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు తగిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిస్తూ, అందరినీ కలుపుకొని ముందుకు సాగడం ద్వారా పార్టీ సంస్థాగత బలం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. మధుకర్ నాయకత్వంలో పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెరిగి, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి జరగాలని, తెలంగాణలో బీజేపీ కాషాయ జెండా మరింత బలంగా ఎగరాలనే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ, ప్రజాసేవే లక్ష్యంగా పార్టీ మరింత ముందుకు సాగాలని డాక్టర్ భట్టు నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.




# ఎండల తీవ్రత.. డెంగీ ముప్పు!

## జ్వరం వస్తే నిర్లక్ష్యం వద్దు.. తగిన జాగ్రత్తలు తప్పనిసరి
## ప్రభుత్వ జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ నారగాని రాంప్రసాద్

ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 7 (ప్రభాత వార్త ) ఎండల తీవ్రత ఒకవైపు.. డెంగీ, ఇతర విషజ్వరాల ముప్పు మరోవైపు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వ జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ నారగాని రాంప్రసాద్ సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చిన్నపాటి జ్వరం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

**ఎండలతో నీరసం.. జాగ్రత్త అవసరం**

అధిక ఉష్ణోగ్రతల కారణంగా శరీరంలో నీరు, లవణాలు తగ్గి నీరసం, తలనొప్పి, తల తిరగడం, అలసట వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రజలు తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువసేపు నేరుగా ఎండలో తిరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**డెంగీ లక్షణాలను గుర్తించాలి...**

అకస్మాత్తుగా అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కండరాలు–కీళ్ల నొప్పులు, వాంతులు, ఆకలి తగ్గడం, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తే డెంగీని అనుమానించి వైద్యులను సంప్రదించాలన్నారు. అవసరమైన పరీక్షలు వైద్యుల సూచన మేరకు చేయించుకోవాలని తెలిపారు.



**జ్వరం తగ్గినా అప్రమత్తత అవసరం...**

జ్వరం తగ్గిందని పూర్తిగా కోలుకున్నట్లు భావించకూడదని డాక్టర్ రాంప్రసాద్ సూచించారు. తీవ్రమైన కడుపునొప్పి, పదేపదే వాంతులు, రక్తస్రావం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలన్నారు.

**స్వయంగా మందులు వాడొద్దు...**

జ్వరం వచ్చినప్పుడు మెడికల్ షాపుల్లో సొంతంగా మందులు కొనుగోలు చేసి వాడటం సరికాదన్నారు. ముఖ్యంగా డెంగీ అనుమానం ఉన్నప్పుడు వైద్యుల సలహా లేకుండా నొప్పి నివారణ మందులు తీసుకోకూడదని సూచించారు. అవసరమైన చికిత్సను వైద్యుల పర్యవేక్షణలో తీసుకోవాలని తెలిపారు.

**దోమల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత...**

ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం అత్యంత ముఖ్యమన్నారు. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ డబ్బాలు, పూల కుండీలు, ఇతర చిన్నపాటి నీటి నిల్వల్లో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. నీటి నిల్వలను మూతపెట్టి ఉంచడంతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.

**పిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ..**

పిల్లలు, వృద్ధులు ఎండలకు త్వరగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున వారిపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ రాంప్రసాద్ సూచించారు. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**ప్రజలకు డాక్టర్ రాంప్రసాద్ సూచన...**

ప్రస్తుత పరిస్థితుల్లో ఎండలను, జ్వరాలను తేలికగా తీసుకోకూడదు. తగినంత ద్రవాలు తీసుకోవాలి. జ్వరం వస్తే స్వయంగా మందులు వాడకుండా వైద్యులను సంప్రదించాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే డెంగీతో పాటు ఇతర విషజ్వరాల ముప్పును తగ్గించవచ్చు" అని డాక్టర్ నారగాని రాంప్రసాద్ సూచించారు.

# 12న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్ మేళా

కొత్తగూడెం, అక్టోబర్ 7 ప్రభాతవార్త: ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు వివిధ పరిశ్రమల్లో అప్రెంటీస్ శిక్షణ కల్పించేందుకు ఈ నెల 12న కొత్తగూడెం ప్రభుత్వ ఐటీఐలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ జి. రమేష్ తెలిపారు. ఉదయం 10 గంటలకు మేళా ప్రారంభమవుతుందని, అభ్యర్థులు ముందుగా అప్రెంటీస్‌షిప్ ఇండియా పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్ జిరాక్స్, బయోడేటా, విద్యార్హత ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు. ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ప్రభుత్వాలు ఎన్ని మారినా మా తలరాతలు మారవా

## 9 సంవత్సరాలు పూర్తవుతున్న తీరని రోడ్డు సమస్య
## రోడ్డు కోసం రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేసిన బాధిత గ్రామాల ప్రజలు
## బస్సు ట్రిప్పులు పెంచాలంటూ రోడ్ ఎక్కిన మహిళలు

పెనుబల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని లంక సాగర్ నుండి ముత్తగూడెం వరకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి నిర్మాణ పనులు మొదలుపెట్టి 9 సంవత్సరాలు పూర్తవుతున్న నేటికీ రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడంతో బాధ్యత గ్రామాల ప్రజలు ప్రభుత్వాలు ఎన్ని మారిన మా తలరాతలు మారవా అంటూ బుధవారం లంక సాగర్ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై తమ నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక రకాలుగా మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో నిరసనకు దిగాల్సి వచ్చిందని అఖిలపక్ష పార్టీల నాయకులు పోలీసులకు తెలిపారు అదే విధంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుండి సత్తుపల్లి టు తిరువూరు వయా లంకాసాగర్ మీదుగా గతంలో ఐదు ట్రిప్పులు ఉండేటువంటి బస్సు ట్రిప్పులను కేవలం రెండు ట్రిప్పుల కే పరిమితం చేయడంతో గతంలో లాగానే ఐదు ట్రిప్పులకు పెంచాలని డిమాండ్ చేస్తూ బాధిత గ్రామాల మహిళలు నినదించారు. ఈ సందర్భంగా వి ఎం బంజర్ ఎస్ఐ షాకీర్ లంక సాగర్ క్రాస్ రోడ్ నిరసన వ్యక్తం చేస్తున్న బాధ్యత గ్రామాల ప్రజలకు సర్దిచెప్పి సమస్య పరిష్కారం అయ్యేలా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడిస్తానని చెప్పడంతో ఆందోళనకారులు నిరసన విరమించారు. నిరసన అనంతరం ఆర్ అండ్ బి అధికారులు సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ లంక సాగర్ క్రాస్ రోడ్డుకు వద్దకు వచ్చి ఒక నెల రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెడతామని, దసరా సెలవులు అనంతరం ఆర్టీసీ ట్రిప్పులను పెంచుతామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు చిట్టిమోదుల కృష్ణ, కాటినేని శ్రీనివాసరావు, గాయం తిరుపతి రావు, కందె సత్యం, బిరెల్లి లాజర్, అడవి మల్లెల మాజీ సర్పంచ్ మంద దవు అశోక్ కుమార్, కందిమల్ల వారి బంజరు సర్పంచ్ కొంగల రాంబాబు సూర్య బంజర తండా ఉపసర్పంచ్ మూడు వాసు, కందె కాంతారావు, బిఆర్ఎస్ నాయకులు తన్నీరు కృష్ణ, బెల్లంకొండ చలపతిరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, మల్లెంపాటి శ్రీనివాసరావు, నరసింహారావు నల్లమోతు వెంకటేశ్వరరావు, వాంకుడోత్ మురళి, మూడు భాష, చింతనిప్పు సత్యనారాయణ, చింతనిప్పు రవికుమార్, షేక్ మస్తాన్, నీలపాల వెంకటేశ్వరరావు, పులపాక రవి మాలావత్ ప్రేమ్ కుమార్, భుక్యా వెంకటేశ్వరరావు, రుక్మిణమ్మ పాల్గొన్నారు.

# ఇయు, ఎన్ఎంయు కూటమి గెలుపుతోనే ఆర్టీసీ విలీనం సాధ్యం

## ఏ ఐ టి యు సి సిశింగు నరసింహారావు

సత్తుపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త ఈ నెల తొమ్మిదవ తేదీన జరిగే ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ కూటమి గెలుపుతోనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం కార్మికుల హక్కులు కాపాడటం సాధ్యమవుతుందని ఏఐటీయూసి జాతీయ సమితి సభ్యులు శింగు నరసింహారావు, సిహెచ్ సీతామహాలక్ష్మి పిలుపునిచ్చారు. సత్తుపల్లి డిపో వద్ద బుధవారం జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీలో కార్మికుల హక్కులు పై ఉక్కు పాదం మోపిందని అన్నారు. యూనియన్ రద్దుచేసి కార్మికులను దిక్కులేని వారిగా చూసిన సందర్భంలో ప్రభుత్వాన్ని ఎదిరించి పోరాడిన సంఘం ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమేనని వారు చెప్పారు. ఎంప్లాయిస్ యూనియన్ చొరవతో జెఎసి ఏర్పాటు చేసి సాహసవంతంగా సమ్మె పోరాటం నిర్వహించి కార్మికులకు వేతన పెంపుదలసాధించిందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులకు ఉద్యోగ హోదాకల్పించాలని ఇది జరగాలంటే ఎంప్లాయిస్ యూనియన్ కూటమి గెలుపుతోనే సాధ్యమవుతుందన్నారు. ఆర్థిక కారణాలు చెప్పి విలీనం నుండి తప్పించుకునేందుకు ప్రభుత్వం తొత్తు సంఘాలను కూడగట్టి విద్రోహం తలపెట్టిందని కార్మికులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో బస్సు గుర్తు ఖమ్మం రీజియన్ లో కాగడా గుర్తు గెలుపు డిసైడ్ అయిందని ఎవరు ఆపలేరని వారు అన్నారు. ఈకార్యక్రమంలోవ్యవసాయ కార్మిక సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ, ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నిమ్మటూరి రామకృష్ణ, డిహెచ్పిఎస్ నాయకులు తడికమళ్ల యోబు, ఎన్ఎంయు నాయకులు ఎన్ బాలస్వామి, కె ఎస్ రావు ఎస్ కె బాజీ జి ఆర్ కృష్ణ టీఎంయు నాయకులు వై ఎన్ న్ రాజు ఈయూ నాయకులు ఎన్ ఆర్ కృష్ణ, బి రాంబాబు రఘు బాల్ రావు రాంబాబు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.